www.akshratimes.com
తెలుగు దినపత్రిక
# అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
RNI.NO : APTEL/2022/90211
సంపుటి : 04 సంచిక : 86 పేజీలు : 08, వెల రూ. 1 రూ/ www.akshratimes.com సోమవారం 13 - 07 - 2026
Published by ANANTAPURAM : Circulated in Anantapuram, Satya Sai, Vijayavada, Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla,Ntr, Karimnagar,Gunturu,East Godavari, West Godavari, Kakinada, Eluru, Sri Potti Sriramulu Nellore, Kurnool



హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఫెరారీ కారు బీభత్సం



## మధురగాయని ఎస్. జానకికి నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబు

- ప్రముఖ గాయని ఎస్. జానకికి సీఎం చంద్రబాబు నివాళి
- ఆమె పాటలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్న ముఖ్యమంత్రి
- తెలుగు గడ్డపై పుట్టి సంగీత ప్రపంచంలో ఎన్నో అద్భుతాలు చేశారని కొనియాడారు
- ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించిన చంద్రబాబు

**అమరావతి :** ప్రముఖ నేపథ్య గాయని, గానకోకిల ఎస్. జానకి మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఇవాళ ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆ మధురగాయనికి ఘనంగా నివాళులర్పించారు. జానకమ్మ - మిగతా 2 లో


## అమరావతి టూ హైదరాబాద్
# కేవలం 70 నిమిషాలే

- బుల్లెట్ రైలులో హైదరాబాద్ నుంచి అమరావతికి 70 నిమిషాల్లో చేరుకోవచ్చు
- దేశవ్యాప్తంగా మరో 7 బుల్లెట్ రైలు కారిడార్లను మంజూరు
- కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటన
- హైదరాబాద్‌లో 'వికసిత్ భారత్-2047- సాంకేతికత పాత్ర' అంశంపై ఐటీ పరిశ్రమ వర్గాలతో మంత్రులు ప్రత్యేకంగా భేటీ



**అమరావతి :** బుల్లెట్ రైలులో హైదరాబాద్ నుంచి అమరావతికి 70 నిమిషాల్లోనే చేరుకోవచ్చని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. బెంగళూరుకు 2.35 గంటలు, పుణెకు 123 నిమిషాలు, చెన్నైకు 3 గంటల్లో చేరుకోవచ్చన్నారు. దేశీయంగా సాంకేతిక రంగం సరికొత్త ఆవిష్కరణలతో దూసుకుపోతోందని, వికసిత భారత్-2047 స్వప్నాన్ని సాకారం చేయడంలో హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తోందని కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఐటీ, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ, రైల్వే రంగాలు విప్లవాత్మక పురోగతి సాధిస్తున్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో 'వికసిత్ భారత్-2047- సాంకేతికత పాత్ర' అంశంపై ఐటీ పరిశ్రమ వర్గాలతో మంత్రులు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అశ్విని వైష్ణవ్ మాట్లాడారు. 'ముంబయి-అహ్మదాబాద్ మధ్య మొదటి బుల్లెట్ రైలు ప్రాజెక్టు నిర్మాణం అత్యంత వేగంగా సాగుతోంది. ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా మరో 7 బుల్లెట్ రైలు కారిడార్లను - మిగతా 2 లో

## విశాఖలో స్వల్ప భూకంపం




- ఉలిక్కిపడిన నగరవాసులు
- విశాఖపట్నంలో ఆదివారం తెల్లవారుజామున స్వల్ప భూప్రకంపనలు
- భూమి కంపించడంతో భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన ప్రజలు
- భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4 నుంచి 4.5గా నమోదు

**విశాఖపట్నం :** విశాఖపట్నం నగరంలో సంభవించిన భూప్రకంపనలు తీవ్ర కలకలం సృష్టించాయి. ఆదివారం తెల్లవారుజామున స్వల్పంగా భూమి కంపించడంతో గాఢ నిద్రలో ఉన్న నగర ప్రజలు - మిగతా 2 లో


## క్షిపణుల తయారీలో ప్రైవేట్ సంస్థలకు గ్రీన్ సిగ్నల్



- రక్షణ రంగంలో కేంద్రం కీలక సంస్కరణలు
- అస్త్ర మార్క్-2 క్షిపణుల తయారీలో ప్రైవేట్ కంపెనీలకు అవకాశం
- రక్షణ ఉత్పత్తుల డిమాండ్ పెరగడంతో కేంద్రం కొత్త వ్యూహం
- ఎగుమతులు, స్వదేశీ తయారీ సామర్థ్యం పెంపే ప్రధాన లక్ష్యం

**ఢిల్లీ :** దేశ రక్షణ రంగంలో మరో కీలక సంస్కరణకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు సమాచారం. ఇప్పటివరకు ప్రభుత్వ రంగ సంస్థలకే పరిమితమైన క్షిపణుల తయారీలో ఇకపై ప్రైవేట్ సంస్థలకు కూడా అవకాశం కల్పించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. ప్రపంచవ్యాప్తంగా భారత రక్షణ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్, దేశ సాయుధ బలగాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ చర్యతో స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యం పెరగడంతో పాటు రక్షణ ఎగుమతులు కూడా మరింత వేగం పుంజుకునే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రక్షణ రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని క్రమంగా పెంచుతోంది. యుద్ధ విమానాలు, డ్రోన్లు, నౌకాదళానికి అవసరమైన - మిగతా 2 లో

## హర్మూజ్ జలసంధిలో
# నౌకపై ఇరాన్ దాడి




- 10 మంది భారతీయులు సేఫ్, ఒకరి గల్లంతు!
- హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకపై ఇరాన్ దాడి
- నౌకలోని 11 మంది భారతీయుల్లో 10 మంది సురక్షితం, ఒకరు గల్లంతు
- గల్లంతయిన భారతీయుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం
- ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన భారత ప్రభుత్వం

## కర్ణాటక ప్రభుత్వ లాంఛనాలతో ఎస్.జానకి అంత్యక్రియలు



- ప్రఖ్యాత గాయని ఎస్. జానకి (88) కన్నుమూత
- మైసూరులో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు
- ప్రజా సందర్శనార్థం మహారాజ కాలేజ్ గ్రౌండ్స్‌లో పార్థివదేహం
- ఆరు దశాబ్దాల కెరీర్‌లో 50 వేలకు పైగా పాటలు పాడిన గాన కోకిల
- భారత సంగీతానికి తీరని లోటని ప్రముఖుల నివాళి

**బెంగళూరు :** ప్రఖ్యాత గాయని ఎస్. జానకి (88) కన్నుమూయడంతో భారతీయ చిత్ర పరిశ్రమలో, అభిమానుల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఆరు దశాబ్దాలకు పైగా తన గాన మాధుర్యంతో కోట్లాది మందిని మంత్రముగ్ధుల్ని చేసిన ఆమె నిన్న తుదిశ్వాస విడిచారు. ఈ నేపథ్యంలో, కర్ణాటక ప్రభుత్వ అధికార లాంఛనాలతో ఆమె అంత్యక్రియలు మైసూరులో జరగనున్నాయి. అభిమానులు, ప్రజల సందర్శనార్థం జానకమ్మ పార్థివదేహాన్ని ఉదయం 7:30 గంటల నుంచి మైసూరులోని మహారాజ కాలేజ్ గ్రౌండ్స్‌లో ఉంచారు. తమ అభిమాన గాయనికి కడసారి వీడ్కోలు పలికేందుకు వేలాదిగా అభిమానులు తరలివచ్చి నివాళులు అర్పిస్తున్నారు. సాయంత్రం 5 గంటలకు కనియర హుండి గ్రామంలోని - మిగతా 2 లో

## నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తానంటే ఊరుకునేది లేదు




- బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు
- నీటి విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం
- దమ్ముంటే నీళ్లు వదలాలని డిమాండ్
- కాళేశ్వరంపై రేవంత్‌రెడ్డికి అవగాహన రాలేదని ఎద్దేవా



## దేవాలయాల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ప్రాధాన్యం

- ఆలయాల్లో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు
- బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ టూరిజం అభివృద్ధి
- వరంగల్ పర్యటనలో మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు
- గ్రేటర్ వరంగల్ ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులకు దిశానిర్దేశం
- మేయర్ సీటు గెలుపే లక్ష్యంగా గ్రౌండ్ వర్క్ చేయాలి
- ఆలయ పర్యాటక అభివృద్ధితో రాష్ట్రానికి కొత్త గుర్తింపు

**హైదరాబాద్ :** దేవాలయాల అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారని మంత్రి కొండా సురేఖ (వ్రశ్రీఖఅఝఱఅ వీఱఅఱర్‌వతీ ఖశీఅఝ ూaబతీవనష్ఠుఱ) వ్యాఖ్యానించారు. ఆలయాల్లో వేలాది కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈరోజు(ఆదివారం) వరంగల్ సిటీలో మంత్రి కొండా సురేఖ పర్యటించి, - మిగతా 2 లో

# రైతన్నల కోసం రక్తమైనా ధారపోస్తాం

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రైతులకు నీళ్లు అడిగితే ఆరోపణలు చేస్తారా?
- అన్నదాతల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది
- తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ ఏం చేసిందని కేటీఆర్ ప్రశ్న
- తెలంగాణ ఉద్యమంలో బలిదానాలను గుర్తు చేసిన బీఆర్ఎస్ నేత
- ఎండిపోతున్న పొలాలకు వెంటనే నీరు విడుదల చేయాలి
- జలసాధన కోసం మరో పోరాటానికి సిద్ధమని స్పష్టం చేసిన కేటీఆర్



**హైదరాబాద్ :** సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (ఖ=) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతన్నల కోసం నీళ్లు అడిగితే తమపై ఆరోపణలు చేస్తారా అని ధ్వజమెత్తారు. అన్నదాతల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ పోస్టు పెట్టారు. 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ తెలంగాణ అభివృద్ధికి ఏం చేసిందని ప్రశ్నించారు. తెలంగాణ కోసం కొట్లాడిన పిల్లలను ఎన్‌కౌంటర్లు చేశారని దుయ్యబట్టారు. 1952లో ఏడుగురు యువకులను కాల్చిచంపింది కాంగ్రెస్ సర్కార్ కాదా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. 1969లో 369 మందిపై తూటాల వర్షం కురిపించారని మండిపడ్డారు. మలిదశ పోరాటంలో వేయిమందిని బలితీసుకున్నారని ఆరోపించారు. అన్నదాతలకు నీళ్లు ఇవ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని నిలదీశారు. రైతన్నల కోసం ఎంత రక్తమైనా ధారపోయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. నీళ్లలో నిప్పులు పుట్టించి జలసాధన పోరాటాలు చేశారని తెలిపారు. తెలంగాణలో ఎండిపోతున్న పొలాలకు వెంటనే నీరు విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

## మళ్లీ మొదటికి...!

అమెరికా--ఇరాన్‌ల మధ్య కుదిరిన అరవై రోజుల అవగాహన ఒప్పందం ఇరవై రోజులకే ముక్కలైంది. శాంతి సాధన దిశగా తొలి అడుగు పడిందని అందరూ సంతోషించి ఎంతో కాలం కాకుండానే అది ముగిసిపోయింది. తుర్కియేలో జరిగే నాటో శిఖరాగ్ర సదస్సుకొచ్చిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈ సంగతి ప్రకటించారు. ఈ రాత్రికి భీకరదాడులుంటాయని కూడా హెచ్చరించారు. నిలకడ తక్కువ... నోటి దురుసు ఎక్కువవున్న ట్రంప్ ఎంఓయూపై సంతకాలైన క్షణంనుంచి రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. కిందపడినట్టు ప్రపంచమంతటికీ తెలిసినా తనదే పైచేయి అని చెప్పడానికి తాపత్రయపడ్డారు. ఎంఓయూ తర్వాత ఇలా జరగటం ఇది మూడో సారి. ఈ దాడులకు దీటుగా బదులిచ్చినట్టు, అమెరికా మిత్ర దేశాల్లోని దాని స్థావరాలపై క్షిపణులు ప్రయోగించినట్టు ఇరాన్ చెబుతోంది. ఒప్పందం కుదిరిందన్న మాటేగానీ... పశ్చిమాసియా అంతటా ఒక విధమైన ఉద్రిక్తత, అనిశ్చితి కొనసాగుతూనే ఉన్నాయి. హోర్మూజ్ జలసంధినుంచి నౌకలు సురక్షితంగా బయటపడటం అనునిత్యం వార్తే అయింది. శాంతి అనేది వీరోచిత శ్రమనూ, త్యాగాన్నీ కోరుతుందని ఆధ్యాత్మికవేత్త థామస్ మెర్టన్ అంటాడు. పరస్పర అవగాహనతో తప్ప బలప్రయోగంతో శాంతి అసాధ్యమన్నది విఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ మాట. వీరత్వమూ, త్యాగమూ ట్రంప్‌కు ఏమాత్రం సరిపడని పదాలు. బలప్రయోగంతోనే శాంతి సాధ్యమన్నది ఆయన కుండే మూఢవిశ్వాసం. గత నెల జూన్ 17న కుదిరిన ఆ ఒప్పందం ఈ స్వల్పకాలం బతికివుందంటేనే ఆశ్చర్యపోవాలి. ఎందుకంటే సంతకం చేసింది అమెరికానే అయినా, ఆ దేశాన్ని శాసించేది ఇజ్రాయెల్. ఆ రోజే శాపనార్థాలు పెట్టిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ... మధ్యమధ్యలో లెబనాన్‌పై ఏదో వంకన దాడులు సాగిస్తూనే వచ్చారు.నాటో శిఖరాగ్ర సదస్సుకు అంకారా వచ్చిన సందర్భంలో తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ ఇచ్చిన విందుకు హాజరై వెళ్లాక హఠాత్తుగా ట్రంప్ ఈ దాడుల ప్రకటన చేయగానే సభ్య దేశాలు నివ్వెరపోయాయి. హోర్మూజ్ జలసంధిలో మూడు వాణిజ్య నౌకలపై ఇరాన్ చేసిన దాడులకు ప్రతీకారంగానే ఇలా చేయాల్సివచ్చిందనీ, ముడి చమురు విక్రయించడానికి ఇరాన్‌కిచ్చిన లైసెన్సు రద్దయిందనీ ఆయన చెప్పాక పరిస్థితి మళ్లీ మొదటికొచ్చిందని అందరికీ అర్థమైంది. శాంతి కోసం నాటో దేశాలు చేసిందేమీ లేదు గానీ... అది కుదిరితే లబ్ధిపొందడానికి మాత్రం పాకులాడాయి.వేరే దేశాల పర్యటనల మధ్యన యుద్ధానికి దిగమని అధ్యక్షుడు ఆదేశించటం అరుదు. 2011లో బ్రెజిల్ పర్యటనలో ఉండగా అప్పటి అధ్యక్షుడు ఒబామా లిబియాపై దాడులకు ఆదేశించారు. ఆయుధాలపై నాటో దేశాలు ఖర్చుపెట్టాల్సిందేనని పట్టుబడుతున్న ట్రంప్‌ను ప్రసన్నం చేసుకోవటానికి అవి నానా తంటాలూ పడుతున్నాయి. అందులో సింహభాగం అమెరికన్ ఆయుధాలకే వెచ్చిస్తున్నామని చెబితే విని సంతోషపడతారని ఊహించాయి. కానీ ఇరాన్‌పై దాడులు మొదలైనాక సహకరించమని కోరితే జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ నిరాకరించాయన్న కోపం ఆయనకు పోలేదు. ఆ సంగతి ఎర్డోగాన్ చెవిన వేయడంతోపాటు, తుర్కియే కోసమే నాటోలో కొనసాగుతున్నామని కూడా చెప్పారు. కాసేపటికే తాజా దాడుల సంగతి ప్రకటించారు.అవగాహన ఒప్పందం వాలకం చూస్తేనే ఎవరికీ విశ్వాసం కలగలేదు. దానివల్ల ఒరిగిందల్లా హోర్మూజ్‌లో నౌకలపై ఇరాన్ దాడులు నిలిపేయటం, ముడి చమురు అమ్ముకోవటానికి అమెరికా ఇరాన్‌ను అనుమతించటం. హోర్మూజ్‌లో సుంకాల వసూలు, స్తంభించిన ఇరాన్ ఆస్తుల బదలాయింపు, ఇరాన్ అణు కార్యక్రమం నిలిపేయటం వంటివన్నీ తదుపరి చర్చలకు వాయిదాపడ్డాయి. ఇరాన్ బలంగా కోరుకునే అంశాలన్నీ ఎంఓయూలో ప్రస్తావనకు రాకపోవటంతో మొదట్లోనే చాలామంది పెదవి విరిచారు. ఈ యుద్ధంతో అన్ని దేశాలూ ఆర్థికంగా దెబ్బతిన్నాయి. తాజా దాడుల తర్వాత స్టాక్ మార్కెట్లు కళ్లు తేలేస్తున్నాయి. ముడిచమురు ధర 5 శాతం పెరిగింది. ఇరాన్ మత నాయకుడు ఖమేనీ అంత్యక్రియల పర్వం పూర్తయ్యేవరకూ కూడా ట్రంప్ ఆగలేక పోయారు. తన హామీని తానే ఉల్లంఘించారు. ఎన్నిసార్లు భంగపడుతున్నా ట్రంప్‌కు తత్వం బోధపడక పోవటం విచారకరం. అగ్రరాజ్యాధినేతగా బాధ్యతాయుత ప్రవర్తన అవసరమని ఆయన గ్రహించేదెన్నడో.

## విశాఖలో స్వల్ప భూకంపం

మొదటిపేజీ తరువాయి - ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ప్రాణభయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీయడంతో పలు ప్రాంతాల్లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. అయితే, ఈ ప్రకంపనల వల్ల ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.నగరంలోని సాగర్ నగర్, తాటిచెట్లపాలెం, సీతమ్మధార, మాధవధార, పెద వాల్తేరు, ఈస్ట్ పాయింట్ కాలనీ, హెచ్‌బీ కాలనీ తదితర ప్రాంతాల్లో ఈ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ఏం జరుగుతుందో అర్థం కాక స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.ప్రాథమిక సమాచారం ప్రకారం, రిక్టర్ స్కేలుపై ఈ భూకంప తీవ్రత 4.0 నుంచి 4.5గా నమోదైంది. బంగాళాఖాతంలో పది కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని అధికారులు గుర్తించారు.

## మధురగాయని ఎస్. జానకికి నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి - చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా చంద్రబాబు స్పందిస్తూ.. భారతీయ సంగీత ప్రపంచానికి జానకమ్మ చేసిన సేవలు అజరామరమైనవని కొనియాడారు. "తెలుగు గడ్డపై పుట్టిన ఆమె, తన అద్భుతమైన స్వరంతో ఆరు దశాబ్దాలకు పైగా కోట్లాది మంది సంగీత ప్రియుల హృదయాలను గెలుచుకున్నారు. ఆమె పాడిన పాటలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి" అని చంద్రబాబు పేర్కొన్నారు.ఎస్.జానకి కుటుంబ సభ్యులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆమె అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు.ఎస్.జానకి నిన్న సాయంత్రం మైసూరులోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. శనివారం మధ్యాహ్నం ఆమె గుండెపోటుకు గురవడంతో అపోలో ఆసుపత్రికి తరలించారు. వైద్యుల ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఆమె ఈ లోకాన్ని వీడారు.

## కర్ణాటక ప్రభుత్వ లాంఛనాలతో ఎస్.జానకి అంత్యక్రియలు

మొదటిపేజీ తరువాయి - ఫామ్‌హౌస్‌లో ఆమె అంత్యక్రియలు నిర్వహించనున్నారు.ఎస్. జానకి తన కెరీర్‌లో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ సహా 20కి పైగా భాషల్లో 50 వేలకు పైగా పాటలను రికార్డ్ చేసి అరుదైన ఘనత సాధించారు. భారత ప్రభుత్వం ఆమెను పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించింది.జానకి మృతి పట్ల మైసూరు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డాక్టర్ ఎస్. యతీంద్ర ఎక్స్ వేదికగా నివాళులర్పించారు. ఆమె మరణం భారత సంగీతానికి తీరని లోటని పేర్కొన్నారు. జానకి మనవరాలు అప్సర వైద్యుల సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని వెల్లడిస్తూ, తమ ప్రియమైన బామ్మ కోట్లాది మందికి తన స్వరంతో ఆనందాన్ని పంచారని గుర్తుచేసుకున్నారు.

## దేవాలయాల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ప్రాధాన్యం



మొదటిపేజీ తరువాయి - పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మీసాల ప్రకాశ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వరంగల్ మేయర్ సీటు గెలుపు కోసం పార్టీ శ్రేణులు గ్రౌండ్ వర్క్ చేయాలని కొండా సురేఖ సూచించారు.

## అమరావతి టూ హైదరాబాద్ కేవలం 70 నిమిషాలే

మొదటిపేజీ తరువాయి - మంజూరు చేశారు. ఇందులో 3 హైదరాబాద్ దక్కించుకుంది.హైదరాబాద్ నుంచి బెంగళూరు, చెన్నై, పుణె నగరాలకు బుల్లెట్ రైళ్ల రాకపోకలు సాగిస్తాయి. హైదరాబాద్ నుంచి అమరావతికి 70 నిమిషాలు, బెంగళూరుకు 2.35 గంటలు, పుణెకు 123 నిమిషాలు, చెన్నైకు 3 గంటల్లోనే చేరుకోవచ్చు. యూపీఏ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే బడ్జెట్‌లో రూ.880 కోట్లు దక్కాయి' అని వివరించారు.బుల్లెట్ రైళ్ల పరుగులు పెట్టేందుకు నిర్మించనున్న హైదరాబాద్-అమరావతి-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ రాజధాని అమరావతి మీదుగానే వెళ్లనుంది. అమరావతికి కొంత దూరంలో రావెల వద్ద అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించనుండగా దానికి ఆనుకొని హైస్పీడ్ రైల్ కారిడార్ ఎలైన్‌మెంట్ ఉండాలని కొంతకాలం క్రితం సీఎం చంద్రబాబు సూచించారు. ఈ మేరకు ఫైనల్ లొకేషన్ సర్వే, డీపీఆర్ తయారీకి నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ సిద్ధమైంది.అయితే



విమానాశ్రయానికి ఆనుకొని ఎలైన్‌మెంట్ ఖరారు చేస్తే ఆ కారిడార్

రాజధాని నగరానికి, విజయవాడకు దూరమైపోతుంది. విమానాశ్రయం సమీపం నుంచి గుంటూరు వైపు వెళ్లాల్సి ఉంటుందని గుర్తించారు. దీంతో రాజధాని నగరానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో మొదట నిర్దేశించినట్లు అమరావతి మీదుగానే కారిడార్ వెళ్లేలా ఫైనల్ లొకేషన్ సర్వే, డీపీఆర్ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సూచించింది. హైదరాబాద్-అమరావతి-చెన్నై కారిడార్ తెలంగాణ, ఏపీ, తమిళనాడుల్లో కలిపి మొత్తం 760.09 కిలోమీటర్లు ఉంటుంది. 18 స్టేషన్లు నిర్మిస్తారు. తెలంగాణలో 180.32 కిలోమీటర్లు కాగా, హైదరాబాద్, శంషాబాద్, భారత్ సిటీ, డ్రైపోర్ట్, హాలియా, వాడపల్లి వద్ద స్టేషన్లు నిర్మిస్తారు. ఏపీలో 518.54 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది. ఇందులో దాచేపల్లి మొదటి స్టేషన్ అవుతుంది. ఆ తర్వాత అమరావతి, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, తిరుపతి స్టేషన్లు నిర్మిస్తారు.

## క్షిపణుల తయారీలో ప్రైవేట్ సంస్థలకు గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి - పరికరాల తయారీలో ప్రైవేట్ సంస్థలకు అవకాశాలు కల్పించింది. ఇప్పుడు అత్యంత వ్యూహాత్మకంగా భావించే క్షిపణుల తయారీలోనూ ప్రైవేట్ రంగాన్ని భాగస్వామ్యం చేయాలని కేంద్రం యోచిస్తోంది. దీంతో ప్రభుత్వ రంగ సంస్థ భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్)పై ఉన్న ఉత్పత్తి భారం తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు.ప్రస్తుతం భారత సాయుధ బలగాలతో పాటు మిత్రదేశాల నుంచి కూడా స్వదేశీ రక్షణ ఉత్పత్తులకు భారీ స్థాయిలో డిమాండ్ పెరుగుతోంది. అయితే ఆ అవసరాల న్నింటినీ ఒక్క బీడీఎల్ మాత్రమే తీర్చడం కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ప్రైవేట్ కంపెనీలను కూడా తయారీ ప్రక్రియలో భాగం చేయాలని కేంద్రం ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం. మొదటి దశలో గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే అస్త్ర మార్క్-2 క్షిపణుల తయారీకి ప్రైవేట్ సంస్థలను ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియలో ఐకామ్, అదానీ గ్రూప్, భారత్ ఫోర్జ్, టాటా గ్రూప్, మహీంద్రా గ్రూప్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొనే అవకాశం ఉందని సమాచారం.అస్త్ర మార్క్-2 క్షిపణిని డీఆర్‌డీవో అభివృద్ధి చేసింది. ఇది దృశ్య పరిధికి అవతల ఉన్న లక్ష్యాలను కూడా సమర్థంగా ఛేదించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. చైనా అభివృద్ధి చేసి పాకిస్థాన్‌కు అందించిన్నూా-15జు దీర్ఘశ్రేణి క్షిపణికి దీటుగా ఈ క్షిపణిని రూపొందించారు. భారత వైమానిక దళంలోని తేజస్ మార్క్-1ఏ, మిగ్-29, సుఖోయ్-30 ఎంకేఐ, రఫేల్ యుద్ధ విమానాలకు ఈ క్షిపణిని అనుసంధానించనున్నారు. భారత్ అభివృద్ధి చేసిన అస్త్ర క్షిపణిపై విదేశీ దేశాలు కూడా ఆసక్తి చూపుతున్నాయి. ఇండోనేసియా ఇప్పటికే ఈ క్షిపణిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. దీంతో భవిష్యత్తులో రక్షణ ఎగుమతులు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.అస్త్ర మార్క్-2తో ప్రారంభమయ్యే ఈ ప్రైవేట్ భాగస్వామ్యాన్ని తర్వాత మరింత విస్తరించాలని కేంద్రం యోచిస్తోంది. రెండో దశలో ప్రళయ్ వంటి శక్తిమంతమైన బాలిస్టిక్ క్షిపణుల తయారీలో కూడా ప్రైవేట్ రంగానికి అవకాశం కల్పించే దిశగా ఆలోచనలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన ప్రళయ్ క్షిపణి అత్యాధునిక సాంకేతికతతో రూపొందింది. డబుల్ ఇంజిన్ వ్యవస్థతో పనిచేసే ఈ క్షిపణి ధ్వని వేగానికి ఆరు రెట్లు అధిక వేగంతో ప్రయాణించి సుమారు 500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కచ్చితత్వంతో ధ్వంసం చేయగలదు. భవిష్యత్తులో భారత సైన్యానికి ఇది కీలక ఆయుధంగా మారనుంది.ప్రస్తుతం దేశ రక్షణ వ్యవస్థలో దీర్ఘశ్రేణి భూతల లక్ష్యాలను ఛేదించే క్రూయిజ్ క్షిపణులు, నెక్స్ట్ జనరేషన్ బ్రహ్మోస్, 300 కిలోమీటర్ల పరిధి కలిగిన దీర్ఘశ్రేణి గైడెడ్ రాకెట్ పినాక వంటి అత్యాధునిక ఆయుధ వ్యవస్థలను కూడా భారత్ అభివృద్ధి చేస్తోంది. వీటితో పాటు ప్రళయ్ క్షిపణి కూడా భారత రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయనుంది. ఇటీవలి కాలంలో జరిగిన సైనిక పరిణామాలు కూడా క్షిపణుల ప్రాధాన్యతను మరింత స్పష్టంగా చూపించాయి. ఆపరేషన్ సిందూర్‌తో పాటు ఇరాన్-అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల్లో క్షిపణులు, డ్రోన్లు మౌలిక సదుపాయాలపై ఎంతటి ప్రభావం చూపగలవో ప్రపంచం గమనించింది. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని భారత ప్రభుత్వం రక్షణతో పాటు దాడి చేసే సామర్థ్యాన్ని కూడా వేగంగా పెంచే చర్యలు చేపడుతోంది.ఈ క్రమంలో రష్యా నుంచి భారత్ కొనుగోలు చేసిన ఐదు ూ-400 గగనతల రక్షణ వ్యవస్థల్లో ఐదో వ్యవస్థ ఈ ఏడాది నవంబర్‌లో భారత్‌కు చేరుకోనున్నట్లు తెలుస్తోంది. అలాగే దేశ భద్రతను మరింత పటిష్టం చేసేందుకు మరో ఐదు ఎస్-400 వ్యవస్థల కొనుగోలుకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలను ఆత్మాహుతి డ్రోన్లు, క్రూయిజ్ క్షిపణుల దాడుల నుంచి రక్షించేందుకు రష్యాకు చెందిన పాంటిసిర్ గగనతల రక్షణ వ్యవస్థను కూడా వినియోగించాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

## హార్మూజ్ జలసంధిలో నౌకపై ఇరాన్ దాడి

మొదటిపేజీ తరువాయి -

పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఒమన్ తీరంలోని హోర్మూజ్ జలసంధిలో సైప్రస్ జెండాతో ప్రయాణిస్తున్న జీఎఫ్ఎస్ గెలాక్సీ అనే వాణిజ్య నౌకపై ఇరాన్ దాడి చేసింది. ఈ ఘటనలో నౌకలో ఉన్న 11 మంది భారత సిబ్బందిలో ఒకరు గల్లంతయ్యారని, మిగిలిన 10 మందిని సురక్షితంగా కాపాడామని భారత విదేశాంగ శాఖ ధృవీకరించింది. దాడి తర్వాత నౌకలో మంటలు చెలరేగి భారీగా దెబ్బతినడంతో సిబ్బంది ప్రాణాలతో బయటపడేందుకు నౌకను విడిచిపెట్టినట్లు తెలుస్తోంది.ఈ దాడిని భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. "ఒమన్ తీరంలో జీఎఫ్ఎస్ గెలాక్సీ వాణిజ్య నౌకపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం. నౌకలోని 11 మంది భారతీయులలో 10 మందిని రక్షించగా, ఒకరు గల్లంతయ్యారు" అని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. గల్లంతైన భారతీయుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతు న్నాయని, ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటోందని తెలిపింది. ఈ ప్రాంతంలో వాణిజ్య నౌకలపై జరుగుతున్న దాడులు ఆందోళనకరమని, ఉద్రిక్తతలను తక్షణమే తగ్గించాలని భారత్ పిలుపునిచ్చింది.ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం జరుగుతున్న చర్చలను ముగించి, దౌత్యపరమైన పరిష్కారం కనుగొనాలని భారత్ సూచించింది. అంతర్జాతీయ చట్టాల ప్రకారం వాణిజ్య నౌకలు, పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోరాదని, అంతర్జాతీయ జలాల్లో స్వేచ్ఛాయుత వాణిజ్యం, రవాణాకు ఎలాంటి ఆటంకాలు ఉండరాదని స్పష్టం చేసింది. మరోవైపు నౌక అనధికార మార్గంలో ప్రయాణించడం వల్లే దారి మళ్లించే చర్యగా దాడి చేశామని ఇరాన్ తన చర్యను సమర్థించుకుంది. ఈ ఘటన తర్వాత హోర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. దీనికి ప్రతిస్పందనగా, అమెరికా ఇరాన్‌పై కొత్తగా మూడుసార్లు దాడులు ప్రారంభించింది. నౌకపై దాడి తర్వాత ఒక సిబ్బంది గల్లంతైనట్లు, నౌక ప్రయాణాన్ని కొనసాగించలేని విధంగా దెబ్బతిన్నట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ధ్రువీకరించింది. "ఇప్పటికే పలు దాడులకు పాల్పడిన ఇరాన్‌కు మరో అవకాశం ఇచ్చినా నిబంధనలను ఉల్లంఘించింది. అందుకే, పౌర నావికులపై దాడి చేసే ఇరాన్ సామర్థ్యాన్ని దెబ్బతీసేలా భారీ మూల్యం చెల్లించేలా చేస్తున్నాం" అని యూఎస్ సెంట్రల్ కమాండ్ హెచ్చరించింది. ఇరాన్, ఒమన్ విదేశాంగ మంత్రులు సమావేశమైన మరుసటి రోజే ఈ దాడి జరగడం, ఇరుపక్షాల మధ్య దాడులు, ప్రతిదాడులు పెరగడం మధ్యప్రాచ్యంలో శాంతి ప్రయత్నాలకు పెద్ద ఎదురుదెబ్బగా మారింది.

## నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తానంటే ఊరుకునేది లేదు

మొదటిపేజీ తరువాయి - మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నీటి విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఘాటుగా స్పందించారు. దమ్ముంటే నీళ్లు వదలాలని డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్ఏ నివేదికే ఆధారం అంటున్న ప్రభుత్వం దాని విశ్వాసనీయత ఏపాటిదో తెలుసుకోవాలని హితావు పలికారు. 31 నెలలుగా ముఖ్యమంత్రిగా పని చేసినా రేవంత్ రెడ్డికి ఇంకా విషయం పరిజ్ఞానం పెరగలేదన్నారు. మొన్నటి వరకు నిపుణులుగా భావించిన ఇంజనీర్లే నేడు కిలేడి వాళ్లుగా కనిపిస్తున్నారా అని హరీశ్ రావు ప్రశ్నించారు. రైతుల కోసం నీళ్లు అడిగితే సీఎం తమ రక్తం అడుగుతున్నారని అయినా సరే తమ రక్తం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిసా నంటే ఊరుకునేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు. కన్నెపల్లి పంప్‌హౌస్ కటిక నొక్కమంటే విపక్షాల కంఠం నొక్కుతున్నారని విమర్శించారు. ప్రతిపక్షాల మీద ఉన్న శ్రద్ధ రైతుల పంటల మీద లేదన్నారు. మేడిగడ్డ మీద సీఎం రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అవాస్తవాలని విమర్శించారు. సీఎంగా 31 నెలలు పూర్తయినా, కాళేశ్వరంపై రేవంత్ రెడ్డికి అవగాహన రాలేదని ఎద్దేవా చేశారు.నీళ్లు ఎత్తిపోయవచ్చని విశ్రాంత ఇంజినీర్లు చెప్తున్నారన్న హరీశ్‌రావు మేడిగడ్డ వద్ద కాపర్ డ్యామ్ నిర్మించి నీళ్లు ఎత్తిపోయవచ్చని ఇంజినీర్లు చెప్పారని తెలిపారు. రూ.8.50 కోట్లతో కాపర్ డ్యామ్ నిర్మించి నీళ్లు ఎత్తిపోయవచ్చని, వాస్తవాలు మాట్లాడిన వారిని జైలులో పెడతానంటూ భయపెడుతున్నారని, ఎల్లంపల్లి ప్రాజెక్టు మీద హైదరాబాద్ సహా అనేక జిల్లాలు ఆధారపడ్డాయని పేర్కొన్నారు. ఎల్లంపల్లి మీద ఆధారపడి రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రం పని చేస్తోందని అన్నారు. రాజకీయాలకు పోయి కరవు సమస్యను జఠిలం చేయొద్దని సూచించారు.బీఆర్ఎస్ పదేళ్లలో కొత్తగా 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చిందని, మహబూబ్‌నగర్ జిల్లాలో 6 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చామని తెలిపారు. కల్వకుర్తికి నీళ్లు తెచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. 2014లో తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 68 లక్షల టన్నులు మాత్రమేనని, 2023 నాటికి ధాన్యం ఉత్పత్తి 2.60 లక్షల కోట్ల టన్నులకు పెరిగిందని వెల్లడించారు.సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు. హిట్లర్ తనకు ఆదర్శమని ఇప్పటికే రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. చెప్పేందుకు విషయం లేకనే రేవంత్ రెడ్డి బూతులకు దిగారని, జారుడుబండపై ఉన్నందునే రేవంత్ రెడ్డి ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడు తున్నారని అన్నారు. షాబాద్‌లో ఆరుగురిని హత్య చేసిన రాజ్‌కుమార్‌కు, సీఎంకు మధ్య తేడా లేదని విమర్శిం చారు. షాబాద్ ఘటనపై రేవంత్ రెడ్డి ఇప్పటికీ స్పందించలేదని, ప్రశ్నించిన వాళ్ల రక్తం పారిస్తా నని సీఎం అంటున్నారని ఆరోపించారు."నా పుట్టుక, చావు అంత బీఆర్ఎస్ పార్టీలోనే. నేను ఈటల రాజేందర్‌ను కలవక కొన్నేళ్లు అవుతోంది. రేవంత్ రెడ్డి అల్లుడే ఆంధ్ర వ్యక్తి. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ నడుస్తోందని మోదీ, అమిత్ షా అన్నారు. కాంగ్రెస్ అవినీతిపై కేంద్రం ఎందుకు విచారణ చేపట్టడం లేదు'.

## పచ్చని పొలాల గుండా ప్రాజెక్టు - గుబులు పుట్టిస్తున్న బుల్లెట్ రైలు

**బుల్లెట్‌రైలు మార్గానికి మార్కింగ్ వేస్తున్న ప్రభుత్వ యంత్రాంగం**

**పంట పొలాల మధ్య నుంచే ముంబయికి మార్గం**

**శంషాబాద్ మండలం కేబీదొడ్డి గ్రామం పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం**



సాధారణంగా హైదరాబాద్ నుంచి బెంగళురుకు రోడ్డు మార్గంలో ప్రయాణిస్తే 9 నుంచి 11 గంటల్లో చేరుకో గలుగుతాం. రైలు మార్గంలో ప్రయాణించాలంటే సుమారు 10 గంటల సమయం పడుతుంది. అదే బుల్లెట్ రైళ్లు అందుబాటులోకి వస్తే కేవలం రెండు గంటల్లోనే ఆ గమ్యాన్ని చేరుకో గలుగుతాం. అయితే బుల్లెట్ రైల్ కారిడార్ల నిర్మాణానికి అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయి. హైదరాబాద్ నగర శివారుల్లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి దేశ ఆర్థిక రాజధాని ముంబయికి బుల్లెట్ రైలు మార్గాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పనులకు యంత్రాంగం సిద్ధమవుతోంది. దీనిలో భాగంగానే సంబంధిత అధికారులు ప్రాజెక్టుకు సంబంధించి మార్కింగ్ చేస్తోన్నారు. ప్రస్తుతం హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ నిర్మాణం జరిగే మార్గమంతా వ్యవసాయ పొలాల మధ్యలో నుంచే వెళ్తోంది. దీంతో అన్నదాతల్లో భయాందోళనలు నెలకొన్నాయి.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెడుతున్న ఏడు బుల్లెట్ రైల్ కారిడార్లలో తెలంగాణలో మూడు రూట్లు ఏర్పాటవుతున్నాయి. ఇదే విషయాన్ని సంబంధిత రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్ కూడా చెప్పారు. శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గరిలోని బహదూర్‌గూడ ప్రాంతంలో బుల్లెట్ రైల్ ప్రాజెక్టు కోసం ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం 600 ఎకరాల భూమిని కేటాయించింది. ఇక్కడి నుంచి మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.ఇందులో భాగంగానే హైదరాబాద్-అమరావతి-చెన్నై, శంషాబాద్-ముంబయి, హైదరాబాద్-బెంగళూరు కారిడార్లు ఏర్పాటు కానున్నాయి. ఇందులో ముంబయి మార్గానికి సంబంధించి బహదూర్‌గూడ వద్ద మొదలై మొయినాబాద్, చేవెళ్ల, వికారాబాద్ మీదుగా ఈ కారిడార్‌ను నిర్మించనున్నారు. పదిరోజులుగా దీనికి సంబంధించి రైల్వే యంత్రాంగం ప్రాజెక్టు చేపట్టే ప్రాంతాలపై మార్కింగ్‌లు వేస్తున్నారు.శంషాబాద్ మండల ంలోని సుల్తాన్‌పల్లి, చౌదరిగూడ, కేబీదొడ్డి గ్రామాలతో పాటు మొయినాబాద్ మండలంలోని సురంగల్, అమ్డాపూర్, కేతిరెడ్డిపల్లి కూడళ్లల్లో మార్కింగ్‌లు వేశారు. రైలు అత్యంత వేగంతో ప్రయాణించనున్న నేపథ్యంలో మార్గంలో వంకరలు లేకుండా చూస్తున్నారు. దీనిలో భాగంగా ఎలాంటి వంకరలు లేకుండా ప్రతి 5 కి.మీ. ఒక చోట మార్కింగ్ వేస్తున్నారు. ఈ మార్కింగ్‌లు పచ్చటి పంట పొలాల మధ్య నుంచే వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం మార్కింగ్ చేస్తున్న బుల్లెట్ రైలు మార్గాన్ని నాలుగు వరుసల్లో నిర్మించనున్నట్టు తెలుస్తోంది. దీనికోసం దాదాపు 300 అడుగుల వెడల్పుతో భూసేకరణ చేసే అవకాశం ఉన్నట్టు కనిపిస్తోంది. అయితే ఈ నిర్మాణం చేపట్టే మార్గాల్లో చిన్న, సన్నకారు రైతుల భూములే అధికంగా ఉండటం గమనార్హం. ఒకవేళ ఇదే కార్యరూపం దాలిస్తే అన్నదాతలు భూములు కోల్పోయే ప్రమాదముంది. అయితే రైతులకు ఏమేర పరిహారం అందుతుంది అనే విషయంపై ఇంకా స్పష్టత లేదు. రెవెన్యూ అధికారులకు సైతం ఈ విషయంలో స్పష్టత లేదు. బుల్లెట్ ట్రైన్ మార్గానికి ఇరువైపులా సర్వీసు రోడ్లు సైతం అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉంది. శంషాబాద్ మండలం కేబీదొడ్డి గ్రామం పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉంది.ఇంతవరకు శంషాబాద్ అంటే కేవలం ఓ అంతర్జాతీయ విమానాశ్రయం మాత్రమే. అయితే ఈ ప్రాంతం తెలంగాణ రవాణా వ్యవస్థకు కేంద్ర బిందువుగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. విమానం, హైస్పీడ్ రైలు, మెట్రో, అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్ ఇలా అన్నిరకాలు రవాణాసౌకర్యాలు ఒకే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. రోడ్డు, మెట్రో, హైస్పీడ్ రైలు, విమానం వంటి రవాణా సౌకర్యాలు ఒకే చోట ఉండటం దేశంలో మరెక్కడా లేదు. ఇది పూర్తయితే ఈ ప్రాంతం భవిష్యత్ నగరాలకు ప్రణాళికలకు జాతీయ మోడల్‌గా మారుతుంది. అయితే వాటి నిర్మాణ ప్రాంతాల్లోని రైతులు మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కార్యకర్తలను కాపాడుకునే వాళ్లే నాయకులవుతారు: కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**మియాపూర్,జులై 12 .అక్షర టైమ్స్ : ప్రతినిధి ఎం.ఈరన్న** కులం, మతం చూసి కాదు.. కార్యకర్తలను కాపాడుకునే వాళ్లే నిజమైన నాయకులవుతారని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి మియాపూర్ డివిజన్, న్యూ కాలనీలో బి.ఎస్.ఎన్. కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కేడర్‌కు దిశా నిర్దేశం చేశారు. ఇంటింటికీ తిరిగి ఓట్ల నమోదు చేయించాలి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మియాపూర్ డివిజన్ లో 57 బూత్ లు ఉన్నాయని, ఆశావహులకు ఇది ఒక మంచి అవకాశమని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు బస్తీల్లోకి, అపార్ట్‌మెంట్‌లలోకి వెళ్లి ఓట్ల నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ నేతలు తప్ప మరెవరూ తిరగడం లేదని ప్రజలే చెబుతున్నారని, మీరంతా ఇంటింటికీ తిరిగి ప్రజలతో పరిచయాలు పెంచుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజల పక్షాన నిలబడే వారే నాయకులుగా ఎదుగుతారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు ఇటీవల నిర్వహించిన సర్వేల్లో బీఆర్ఎస్ మొదటి స్థానంలో ఉండగా, కాంగ్రెస్ మూడో స్థానంలో ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోర్టు కేసులో ఉన్న భూమిలో సీఎంసీ బిల్డింగ్ నిర్మాణానికి ఎలా శంకుస్థాపన చేశారని ఆయన ప్రశ్నించారు. ఇది వారికున్న అవగాహన లోపమా? లేక ప్రజలను మభ్యపెట్టడమేనా? అని నిలదీశారు. తెలంగాణలో అన్ని అభివృద్ధి పనులు చేసింది బీఆర్ఎస్ పార్టీయేనని ప్రజలందరికీ తెలుసన్నారు. మహిళలకు చీరలిచ్చి, కళ్ల పరీక్షలు చేసి.. ఆ నెపంతో ప్రజల ఆస్తుల వివరాలు తెలుసుకొని, సంక్షేమ పథకాలను ఎగ్గొట్టడానికి కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. గ్రామాల్లో ప్రజలు కాంగ్రెస్‌ను చీదరించుకుంటున్నారని, రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి మూడు సీట్లు కూడా రావని జోస్యం చెప్పారు. కార్యకర్తలకు అండగా నేనుంటా.. శేరిలింగంపల్లిలో ఎక్కువ సీట్లు గెలిస్తే మేయర్ అయ్యే అవకాశం ఉంటుందని, కాబట్టి నాయకులంతా కలిసికట్టుగా ఉండి అన్ని డివిజన్లలో పార్టీని గెలిపించాలని కోరారు. త్వరలోనే మళ్లీ రివ్యూ మీటింగ్ పెడతానని, అందరినీ కలుపుకొని వెళ్లాలని సూచించారు. "మీ వెంట నేనుంటాను, కార్యకర్తలను ఇబ్బందులు పెట్టేవారికి అదే రీతిలో సమాధానం చెప్తాం" అని హామీ ఇచ్చారు. అలాగే అధికారులు కూడా ఆచితూచి ప్రవర్తించాలని హితవు పలికారు. పాల్గొన్న ముఖ్య నాయకులు ఈ బూత్ లెవెల్ మీటింగ్‌లో పురుషోత్తం యాదవ్, రంగారావు, రోజా కలిదిండి, బి.ఎస్.ఎన్. కిరణ్ యాదవ్, గోపరాజు శ్రీనివాస్ రావు, కొంచె శివరాజ్ ముదిరాజ్, గంగారం నర్సింగ్ రావు, వరలక్ష్మీ, డాక్టర్ బిక్షపతి, జంగం సంఘమేష్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం 267 మందికి పరీక్షలు

## ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ





**మియాపూర్,జులై 12 .అక్షర టైమ్స్ : ప్రతినిధి ఎం.ఈరన్న** మియాపూర్ ప్రగతి ఎంక్లేవ్‌లోని ప్రగతి కళా మండపంలో ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ ల కార్యక్రమం అత్యంత విజయవంతంగా జరిగింది. ఈ శిబిరంలో మొత్తం 267 మంది పరీక్షలు చేయించుకోగా, వారిలో 157 మంది మహిళలు, 110 మంది పురుషులు ఉన్నారు. ?ఈ కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ప్లాస్టిక్ రహిత వాతావరణంతోనే క్యాన్సర్‌కు దూరం: ఎమ్మెల్యే గాంధీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. ప్రజలు ఇంటి భోజనానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్లాస్టిక్ రహిత వాతావరణాన్ని నెలకొల్పినప్పుడే క్యాన్సర్ మహమ్మారి బారి నుండి విముక్తి కాగలుగుతామని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ మాట్లాడుతూ.. నేటి రోజుల్లో అందరూ జంక్ ఫుడ్, ప్లాస్టిక్ వస్తువుల వాడకానికి అలవాటు పడిపోయి లేనిపోని రోగాలను కొనితెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కూడా పాల్గొని ప్రసంగించారు. ప్రసాద్స్ ఫౌండేషన్ 19వ ఉచిత క్యాన్సర్ శిబిరం శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కే ప్రసాద్, సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి దోనెపూడి రమాదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ.. "ఫౌండేషన్ తరపున ఇప్పటివరకు 44 సేవా కార్యక్రమాలు, 18 ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాం. ఇది మా 19వ ఉచిత క్యాన్సర్ పరీక్షల శిబిరం." అని తెలిపారు. మియాపూర్ డివిజన్ నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఘనంగా నిర్వహణ - పాల్గొన్న ప్రముఖులు ఈ ఉచిత శిబిర కార్యక్రమాన్ని ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అండ్ కోఆర్డినేటర్ లీలా ప్రసాద్ చక్కగా సమన్వయం చేశారు. ప్రగతి ఎంక్లేవ్ తరపున సమ్మెట ప్రసాద్, స్వామి, డాక్టర్ రవి, శ్రీమతి విశాలాక్షి, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొని ప్రోత్సహించారు. పాల్గొన్న ముఖ్య సభ్యులు: కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్‌తో పాటు బాబ్జి, సత్యనారాయణ, రాజేశ్వరి, పద్మశ్రీ, మంజుల, లావణ్య, ఉమాదేవి, కృష్ణవేణి, శాంతి, సువిన, భవాని, కమల, గాయత్రి, శ్రీదేవి, సరళ, ప్రసన్న, పద్మావతి, ఛాయాదేవి, ఈశ్వరి, శ్రీవిద్య, దివ్య, బిందు, డాక్టర్ శ్రీదేవి, స్వర్ణ, శైలజ, శ్రీ, స్వప్న, పద్మ, కీర్తి, హిమబిందు పాల్గొన్నారు. అలాగే మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాషా, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, డాక్టర్ రవికుమార్, శ్రీను చౌదరి, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, వెంకట వరుణ్ కుమార్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, పెదబాబు, ప్రసాద్ రెడ్డి, భాస్కర్, యశ్వంత్, రాము తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మోడల్ గ్రేవ్ యార్డ్ గా బీరప్పగడ్డ గౌడ శ్మశాన వాటిక అభివృద్ధి

**అభివృద్ధికి పనులకు రూ.45 లక్షల మంజూరు**

**పరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఉప్పల్ గౌడ సంఘం ప్రతినిధులు**



**ఉప్పల్,జులై 12 .అక్షర టైమ్స్ : - ప్రతినిధి హరి మోహన్ రెడ్డి** ఉప్పల్ పరిధిలో బీరప్పగడ్డ లోని గౌడ శ్మశాన వాటిక అభివృద్ధికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి రూ.45 లక్షల నిధులను మంజూరు చేయించారు. ఆదివారం గౌడ శ్మశాన వాటిక, గౌడ సంఘం ప్రతినిధులకు అభివృద్ధి పనులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి అంద చేశారు.గౌడ శ్మశాన వాటిక ఏర్పాటు చేసినప్పటి నుంచి ఏనాడు కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అన్నారు. మొదటి విడతగా రూ.45 లక్షల నిధులను మంజూరు చేయించినట్లుగా చెప్పారు. శ్మశాన వాటికను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ఎన్ని నిధులైనా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. మోడల్ శ్మశాన వాటికగా తీర్చిదిద్దేందుకు కృషి చేయానున్నట్లుగా చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఉప్పల్ నియోజకవర్గానికి నిధులను మంజూరు చేయిస్తూ అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగ చెప్పారు. కార్యక్రమంలో కందికంటి అశోక్ గౌడ్ ,బజారు జగన్నాథ్ గౌడ్ ,బజారు రామరాజు గౌడ్ ,బజారు పద్మారావు గౌడ్ ,వర్కల మదన్ గౌడ్ ,బుర్ర ఈశ్వర్ గౌడ్ ,బజారు నవీన్ గౌడ్ ,పంజాల శ్రవణ్ గౌడ్ ,బుత్కూరి మదన్ గౌడ్ ,బింగి బుచ్చి గౌడ్. బింగి బాలయ్య గౌడ్ ,మందారం లక్ష్మణ్ గౌడ్,బింగి సంతోష్ గౌడ్. బింగి మహేష్ గౌడ్. మీనం పెల్లి రాము గౌడ్. మీనం పెల్లి సురేష్ గౌడ్ మీనం పెల్లి శ్రీశైలం గౌడ్. మీనం పెల్లి రామ్ చందర్ గౌడ్ భూత్కూరి సాయి గౌడ్. భూత్కూరి నందు గౌడ్. బూత్కూరి మదన్ గౌడ్. భూత్కూరి సోనీ గౌడ్ ,శివగోని శ్రీనివాస్ గౌడ్. శివగాని రాములు గౌడ్. రావుల శ్రీనివాస్ గౌడ్. వర్కల శంకరయ్య గౌడ్. వాటర్ మహేష్ గౌడ్ పాల్గొన్నారు

# వెన్నవరం ఆదర్శ్ రెడ్డి నాయకత్వంలో పటాన్‌చెరులో విజయవంతంగా డిజిటల్ సభ్యత్వ నమోదు





**పటాన్‌చెరు,జులై 12 .అక్షర టైమ్స్ : ప్రతినిధి ఎం.వీరేష్** పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత దృఢపరిచే దిశగా చేపట్టిన డిజిటల్ సభ్యత్వ నమోదు మరియు ఎస్ఐఆర్ అవగాహన సమావేశం అత్యంత వైభవంగా జరిగింది. నియోజకవర్గ పార్టీ బాధ్యుడు వెన్నవరం ఆదర్శ్ రెడ్డి సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి టి. హరీశ్ రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ?స్థానిక జీఎంఆర్ కన్వెన్షన్ కేంద్రంలో నిర్వహించిన ఈ సదస్సుకు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెన్నవరం ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త పాత్ర ఎంతో కీలకమని, డిజిటల్ సభ్యత్వ నమోదును ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఆదర్శ్ రెడ్డి నాయకత్వ పటిమను, నియోజకవర్గంలో ఆయన చేస్తున్న కృషిని పార్టీ శ్రేణులు కొనియాడాయి. ఉమ్మడి మెదక్ జిల్లా డిజిటల్ సభ్యత్వ నమోదు బాధ్యులు బలమల్లు, పటాన్‌చెరు నియోజకవర్గ బాధ్యులు ఎర్రోళ్ల శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగిన ఈ సభలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీని ప్రజా క్షేత్రంలో మరింత బలోపేతం చేస్తూ, సభ్యత్వ నమోదును నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా నాయకులు ప్రతిజ్ఞ చేశారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**కుక్కునూరు,జులై 12 .అక్షర టైమ్స్ :** గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓవ్యక్తి మృతి చెందిన సంఘటన కుక్కునూరు మండలంలో చోటుచేసుకుంది.. ఈ మేరకు పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామానికి చిత్రాల చంద్రశేఖర్ (40) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడు గత మూడు సంవత్సరాలుగా ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం బంజరగూడెం గ్రామ సమీపంలోని జామాయిల్ నర్సరీలో వాచ్ మెన్ గా పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి తన స్నేహితుడైన కుచ్చెర్ల పాటి నరేష్ తో కలసి తారు రోడ్డు వరకు వెళ్లి తిరిగి వస్తుండగా కుక్కునూరు నుంచి భద్రాచలం వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో తలకు, ఎడమ కాలుకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆదివారం ఉదయం నరుకుల నరసింహారావు మృతదేహాన్ని గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన వాహనం మరియు డ్రైవర్ను గుర్తించేందుకు సమీప ప్రాంతాల సిసి ఫుటేజ్ లను పరిశీలిస్తున్నట్లు ఎస్సై రాజారెడ్డి తెలిపారు.

# ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలి మారబోయిన రవి యాదవ్



**శేరిలింగంపల్లి,జులై 12 .అక్షర టైమ్స్ : పతినిధి ఎం.ఈరన్న)** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆరంభ్ టౌన్‌షిప్ మరియు రాజీవ్ గృహకల్ప ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల పరిధిలోని భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా సంబంధిత బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు మరియు పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించాడు. ప్రతి అర్హత కలిగిన ఓటరికి ఓటు హక్కు అందేలా చూడడం మన అందరి బాధ్యత అని, ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చాడు. ప్రతి ఓటు విలువైనదని, ప్రతి అర్హత కలిగిన ఓటరు హక్కును పరిరక్షించాలని స్పష్టం చేశాడు.

# పిసిఎల్-6 క్రికెట్ పోటీలు: మియాపూర్ ఫోటోగ్రాఫర్స్ జట్టుకు బలరామ్ యాదవ్ ఆర్థిక సహాయం




**మియాపూర్,జులై 12 .అక్షర టైమ్స్ :** (ప్రతినిధి ఎం.ఈరన్న) ఉప్పల్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక క్రికెట్ పోటీలలో పాల్గొంటున్న మియాపూర్ ఛాయాచిత్రగ్రాహకుల సంఘం (ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్) జట్టుకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బలరామ్ యాదవ్ ఆర్థిక తోడ్పాటును అందించారు. ఈ సందర్భంగా పానుగంటి గణేష్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు బలరామ్ యాదవ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బలరామ్ యాదవ్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణను, ఉత్సాహాన్ని నింపుతాయని, స్థానిక సంఘం జట్టు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ 10,000 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# గాన కోకిల ఎస్ జానకి మృతికి సంతాపాన్ని ప్రకటించిన గోకవరం మండల కళాకారులు







**గోకవరం,జులై 12 .అక్షర టైమ్స్ :** ప్రముఖ సినీ నేపథ్య గాయని ఎస్ జానకి అనారోగ్యంతో మృతి చెందిన సందర్భముగా గోకవరంలో ఆదివారం ఉదయం మండల కళాకారుల గౌరవాధ్యక్షుడు వరసాల ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్ జానకి చిత్రపటానికి పూలమాలలు వేసి మౌనాన్ని పాటించి నివాళులర్పించారు ఈ సందర్భంగా వరసాల ప్రసాద్, ఉంగరాల ఆది విష్ణు తదితరులు మాట్లాడుతూ భారతీయ సినీ రంగానికి ఎస్ జానకి మృతి తీరనిలోటని ఆమె చిన్నతనములో రాజమహేంద్రవరంలో సంగీతాన్ని నేర్చుకుని సినీ రంగానికి వెళ్లి ఇంతింతై వటుడింతై అన్నట్లుగా అత్యున్నతమైన నేపథ్య గాయనిగా ఉన్నత శిఖరాల నిర్వహించి కీర్తి ప్రతిష్టలు సంపాదించు కున్నారని కళకు కులముగాని మతముగాని ప్రాంతము గాని భాష గాని అడ్డుకావని తెలుగు తమిళ కన్నడ మలయాళ భాషలలో సుమారు 45 వేల పాటలు పాటి దేశవ్యాప్తంగా కోట్లాది ప్రజల అభిమానాన్ని పొందిన జానకమ్మ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేశారని ఆమెభౌతికంగా మనలను వీడినప్పటికీ ఆమె పాడిన పాటలు మన హృదయాలలో ఎప్పుడూ ప్రతిధ్వనిస్తూనే ఉంటాయని కళాకారుడికి మరణము ఉండదని ప్రజల హృదయాల్లో జీవించే ఉంటారని ఆమె పవిత్రమైన ఆత్మకు ఉత్తమ గతులు కలగాలని మండల కళాకారుల పక్షాన ఆమెకు ఘన నివాళులు అర్పించామని తెలిపారు ఈ కార్యక్రమంలో గండి నాగేశ్వరరావు, కావేటి అప్పారావు, బొమ్మగంటి కృష్ణ, వల్లూరి శ్రీనివాస శర్మ ,మందపాటి సతీష్ ఏనుగు శ్రీను , నారాయణ రావు చౌదరి, కనిగిరి ధర్మరాజు, కురియాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం

## ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లా

# గిద్దలూరు లో ఉత్సాహంగా మార్కాపురం జిల్లా కరాటే ఛాంపియన్ షిపులు



**గిద్దలూరు,జులై 12 .అక్షర టైమ్స్ :** గిద్దలూరు పట్టణంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలల వేదికగా మార్కాపురం జిల్లా కరాటే ఛాంపియన్ షిప్ కి సంబందించిన క్రీడా కారుల ఎంపిక ప్రక్రియ నిర్వహించడం జరిగింది. ఈ ఎంపిక కార్యక్రమంను మార్కాపురం కరాటే అసోసియేషన్ అధ్యక్షులు తోట ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఎంపిక ఐన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని కరాటే మాస్టర్లు పివి సుబ్రహ్మణ్యం గౌడ్, షాషావలి అన్నారు. కరాటే మాస్టర్లు విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. కరాటే వలన క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం ఆత్మ రక్షణ మంచి ఆరోగ్యం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంకా జిల్లా స్థాయి మండల స్థాయి కరాటే మాస్టర్లు అధికారులు పాల్గొన్నారు.

# మాజీ గవర్నర్ చేతుల మీదుగా అవార్డ్ అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్




**గిద్దలూరు,జులై 12 .అక్షర టైమ్స్ :** మూడు పదుల వసంతాలకు పైగా స్వచ్ఛందంగా సేవ చేస్తున్నటువంటి బి యస్ నారాయణరెడ్డిని గుర్తించిన మనం ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ కడపగండ్ల చక్రవర్తి హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్రం చిక్కడపల్లి లోని త్యాగరాయ గాన సభ వెంకట దీక్షితుల్ హాల్ నందు పదవ వార్షికోత్సవం అత్యంత వైభవముగా నిర్వహించారు. చిన్నారుల చేత కోలాటం, యోగా భరతనాట్యం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మాజీ కేంద్ర మంత్రి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛందంగా సేవ చేసేటువంటి వారిని సత్కరించడం మా అదృష్టంగా భావిస్తున్నామని ఇరువురు తెలిపారు. దేశంలో ఎన్జీవోలు కరోనా సమయంలో ప్రముఖ పాత్ర పోషించాయని కొనియాడారు. మనం పద్మ చక్ర సేవా విభూషణ్ జాతీయ అవార్డ్ 2026 కు త్రిపుర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి చేతులు మీదుగా అవార్డ్ అందుకోవడం జరిగింది. అనంతరం బి యస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ పెద్దల చేతుల మీదుగా అవార్డ్ అందుకునే అవకాశం కల్పించిన మనం ఫౌండేషన్ చైర్మన్ అండ్ ఫౌండర్ డాక్టర్ కడపగండ్ల చక్రవర్తికి కృతజ్ఞతలు తెలిపారు.

# బృందావనం ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



**కంభంజులై 12 .అక్షర టైమ్స్ :** గిద్దలూరు నియోజకవర్గం కంబం పట్టణం మార్కాపురం హైవే రోడ్డులో చెన్నుపల్లె గ్రామానికి చెందిన లక్కమనేని రామకృష్ణ, పి.వి.పురం గ్రామానికి చెందిన తురుక వెంకటేశ్వర్లు నూతనంగా ఏర్పాటు చేసిన బృందావనం ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్‌ను ప్రారంభించి రెస్టారెంట్‌ను పరిశీలించి యజమానులను అభినందించారు. నూతన వ్యాపారంలో విజయవంతంగా ముందుకు సాగాలని, వ్యాపారం మరింత అభివృద్ధి చెందుతూ ప్రజలకు నాణ్యమైన , రుచికరమైన ఆహారం అందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంబం, బేస్తవారిపేట మండలం ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ అవగాహన సదస్సులో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి








**పటాన్‌చెరు,జులై 12 .అక్షర టైమ్స్ : ప్రతినిధి రిపోర్టింగ్ ఎం.వీరేష్** పటాన్‌చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్ కేంద్రంలో పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) అవగాహన సదస్సుకు మాజీ మంత్రి టి. హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు ప్రాధాన్యతను, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి అర్హులైన ఓటరు నమోదు, మార్పులు చేసుకునేలా కార్యకర్తలు బాధ్యతగా పని చేయాలని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ అవగాహన సదస్సులో పాల్గొన్న ఐలాపూర్ మాణిక్ యాదవ్




**పటాన్‌చెరు,జులై 12 .అక్షర టైమ్స్ : ప్రతినిధి ఎం.వీరేష్** పటాన్‌చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్ కేంద్రంలో పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) అవగాహన సదస్సుకు మాజీ మంత్రి టి. హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు ప్రాధాన్యతను, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి అర్హులైన ఓటరు నమోదు, మార్పులు చేసుకునేలా కార్యకర్తలు బాధ్యతగా పని చేయాలని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# షాబాద్ హత్యోదంతం మినిట్ టు మినిట్ జరిగిందిలా!

**మిస్టరీగా నిందితుడి ఆచూకీ**

**షాబాద్‌లో కిరాతకం - మానవ మృగంలా మారి రెండు కుటుంబాల గొంతులు కోసిన నిందితుడు రాజ్‌కుమార్**

**అరగంటలో ఆరు ప్రాణాలు తీసిన రాజ్‌కుమార్**



రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో శుక్రవారం రాత్రి జరిగిన ఆరుగురి హత్య ఘటన భయాందోళన రేపింది. షాబాద్ పరిధి దైవాలగూడకు చెందిన పార్వతి రాజ్‌కుమార్ మానవ మృగంలా మారి రెండు కుటుంబాల గొంతులు కోశాడు. శుక్రవారం రాత్రి 11 గంటల తర్వాత రాజ్‌కుమార్ కత్తితో కిరాతకాన్ని మొదలుపెట్టి, అరగంటలో ఆరు ప్రాణాలు తీశాడు. ఈ హత్యోదంతం సాగిందిలా.

11.05 : షాబాద్ పీఆర్ఆర్ స్టేడియం సమీపంలోని బాలిక ఇంట్లోకి నిందితుడు రాజ్‌కుమార్ ప్రవేశించాడు.

11.15 : ఇంట్లో బాలిక తల్లి, నానమ్మను చంపి బాలికను బెదిరించి తనతో పాటు తీసుకెళ్లి కారులో ఎక్కించాడు.

11.25 : కారులో దైవాలగూడ గ్రామ సమీపంలోని చెరువు వద్దకు బాలికను తీసుకెళ్లి గొంతు కోసి చంపాడు.

11.40: గ్రామంలోని తన ఇంటికి వెళ్లిన రాజ్‌కుమార్ భార్య, ఇద్దరు చిన్నారులను హతమార్చాడు.

11.45: తండ్రికి ఫోన్ చేసి ఆరుగురిని చంపిన విషయం చెప్పాడు.

11.50 : ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి పరారయ్యాడు.

నిందితుడు రాజ్‌కుమార్ ఆచూకీ ప్రశ్నార్థకంగా మారింది. నిందితుడి ఆచూకీ కోసం పోలీసులు 10 ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. సీసీ కెమెరాలు, ఇతర సమాచారం ఆధారంగా తిమ్మాపూర్ రైల్వేస్టేషన్ సమీపంలో నిందితుడు వదిలి వెళ్లిన కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. షాద్‌నగర్‌లో కారును అద్దెకు తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. రాజ్‌కుమార్ తల్లి ఊరిలో సన్నిహితులు, సమీప బంధువులు, కాల్‌డేటాలోని వ్యక్తులు ఉన్న ప్రాంతాల్లోనూ పోలీసులు గాలిస్తున్నారు.నిందితుడు ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చా అనే కోణంలోనూ పోలీసులు అనుమానిస్తున్నారు. శుక్రవారం రాత్రి వరుస హత్యల తర్వాత తన తండ్రికి ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటానని చెప్పినట్లు పోలీసులు తెలిపారు. గతేడాది అక్టోబరులో సైతం ఒకసారి ఆత్మహత్యాయత్నం చేసినట్లు స్థానికులు చెప్పారు. దీన్ని చూస్తే అతడు ఆత్మహత్యకు యత్నించే అవకాశముందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. రైలులో ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఉండొచ్చనే అంచనాతోనూ వేట కొనసాగిస్తున్నారు.ఈ వరుస హత్యల ఉదంతంలో బాలిక సోదరి (19) దీనస్థితి కన్నీరు పెట్టిస్తోంది. ఆ యువతి పుట్టుకతోనే దివ్యాంగురాలు. మొత్తం మంచానికే పరిమితమైన ఆమె కనీసం మాట్లాడలేదు. తల్లి, చెల్లి, నానమ్మ ఈ ముగ్గురి సాయం లేనిదే కనీసం నిలబడలేని పరిస్థితి. మానవ మృగం దాడికి దివ్యాంగురాలు మినహా మొత్తం కుటుంబం తుడిచి పెట్టుకుపోయింది. శనివారం ఉదయం బంధువులు ఆమెను చూపిస్తూ కన్నీరు మున్నీరుగా విలపించారు. పోలీసులు వచ్చినప్పుడు ఆమె ఇంట్లో నిస్సహాయంగా దీనంగా కనిపించడం ప్రతి ఒక్కరినీ వేదనకు గురి చేసింది.నిందితుడు పార్వతి రాజ్‌కుమార్ ఆరుగుర్ని కిరాతకంగా హతమార్చేంత ద్వేషం ఎందుకు పెంచుకున్నాడనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఇంటర్ చదివేటప్పుడు అదే గ్రామానికి చెందిన సరిత ఇంటికి ట్యూషన్‌కు వెళ్లాడు. ఆమె రాజ్‌కుమార్ కంటే వయసులో ఆరేళ్లు పెద్ద అయినా ప్రేమలో పడ్డాడు. పెద్దల్ని ఎదిరించి వివాహం చేసుకున్నాడు. పెళ్లయ్యాక రెండేళ్లు డ్రైవర్‌గా పని చేశాడు. ఆ తర్వాత పనిమానేసి మద్యం, జూదం వ్యసనాలకు అలవాటై రూ.2.5 కోట్లకు పైగా అప్పు చేశాడు. రుణదాతల ఒత్తిడి భరించలేక గతేడాది అక్టోబరులో ఆత్మహత్యాయత్నం చేశాడు.పొలం అమ్మి కొన్ని అప్పులు తీర్చామని రాజ్‌కుమార్ తండ్రి అరుణ్‌కుమార్ పోలీసులకు చెప్పాడు. ఇలా తనకున్న అప్పుల భారంతో సతమతమవుతూ భార్య మీద కోపం చూపించేవాడని పోలీసులు గుర్తించారు. రాజ్‌కుమార్‌పై పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. బాలిక, ఆమె తల్లి, నానమ్మ హత్యలపై బాలిక మేనమామ ఇచ్చిన ఫిర్యాదుతో ఒక కేసు నమోదైంది. సరిత, పరీక్షత్, దైవీక్షిత్‌ల మరణంపై సరిత అన్న సంజీవ్ ఫిర్యాదుతో మరో కేసు నమోదైంది.

# రౌడీషీటర్లు,నేర అనుమానితులకు ఎస్ఐ శివ రాకేష్ కౌన్సెలింగ్

**చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరిక**

**పొదలకూరు,జులై 12 .అక్షర టైమ్స్ : రిపోర్టర్ ఆనంద్** పొదలకూరు పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం రౌడీషీటర్లు, నేర అనుమానితులకు ఎస్ఐ శివ రాకేష్ ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణే పోలీసుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గొడవలు, దౌర్జన్యాలు, అసాంఘిక కార్యకలాపాలు, మత్తు పదార్థాల వినియోగం, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.మాదకద్రవ్యాలను సేవించిన వారిని గుర్తించేందుకు





బయో- చెక్ కిట్లు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు సత్ప్రవర్తన అలవర్చుకోవాలని, చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు.రౌడీషీటర్ల కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నారని, ముఖ్యంగా ఆస్తి సంబంధిత నేరాలు జరగకుండా అనుమానితులపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. గతంలో నమోదైన రౌడీషీట్లు ఉన్నవారు మళ్లీ నేరాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ఎస్పీ, డీఎస్పీల ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు.రౌడీషీటర్లు తమ పాత కార్యకలాపాలను కొనసాగించినా, సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించినా కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే ఏ వ్యక్తి నేర కార్యకలాపాల్లో పాల్గొన్నా, లేదా సమాజానికి ఇబ్బందులు కలిగించే అవకాశముందని గుర్తించినా.. అలాంటి వారిపై చట్టపరమైన నిరోధక చర్యలు, అవసరమైతే పీడీ చట్టం కింద కూడా చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని ఎస్ఐ శివ రాకేష్ హెచ్చరించారు. నేరాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తనతో జీవించాలని రౌడీషీటర్లు, నేర అనుమానితులకు ఆయన సూచించారు.

# థ్యాంక్యూ రేవంత్ అన్న.!

**వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కు నిధుల వరద**

**రామంతాపూర్ భగాయత్ అభివృద్ధి పనులకు రూ.14 కోట్ల నిధులు మంజూరు.**

**కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను అందచేసిన పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్,జులై 12 .అక్షర టైమ్స్ : ప్రతినిధి హరి మోహన్ రెడ్డి** **ఉప్పల్** సర్కిల్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కు ఏకకాలంలో రూ.14 కోట్ల నిధులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మంజూరు చేయించారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కృషి ఫలితంగా ఈ నిధులు మంజూరు అయ్యాయయి.ఆదివారం నిధుల మంజూరు పత్రాలను ఆయా కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అందచేశారు.రామంతాపూర్ భగాయత్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం భారీగా నిధులను మంజూరు చేయిస్తూ పనులను చేపడుతున్నట్టుగా తెలిపారు.త్వరలోనే మిగతా అన్ని రకాల సమస్యలను పరిష్కరించనున్నట్టుగా తెలిపారు. ఇంటి నెంబర్లను కూడా కేటాయించేలా కృషి చేస్తున్నట్లుగా తెలిపారు. మంజూరైన నిధుల వివరాలు 1. బాలకృష్ణ నగర్‌లో ఫేజ్--× సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 1.38 కోట్లు,2. బాలకృష్ణ నగర్‌లో ఫేజ్–II లో ప్రధాన సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.1.90 కోట్లు,3. బాలకృష్ణ నగర్‌లో ఫేజ్--Iలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 1.8 కోట్లు,4. బాలకృష్ణ నగర్‌లో ఫేజ్--III సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.1.68 కోట్లు,5.లక్ష్మీ శ్రీకాంత్ నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.90.50 లక్షలు,6. రవీందర్ నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.93.50 లక్షలు,7. కురుమనగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.1.8 కోట్లు,8. అన్నపూర్ణ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.25 లక్షలు,9. సత్యనగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.1.37 కోట్లు,10. సబేరా కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.1.98 కోట్లు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు నామ్ రాజ్ రెడ్డి మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జలీల్ పాషా ,శ్రీనివాస్ చారి ,జిల్లు (బురన్)బాలకృష్ణ నగర్ ఫేస్ 1 బాలకృష్ణ నగర్ ఫేస్ 2 బాలకృష్ణ నగర్ ఫేస్ 3 సాబేర కాలనీ సత్య నగర్ రవీందర్ రెడ్డి కాలనీ లక్ష్మీ శ్రీకాంత్ నగర్ అధ్యక్షులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# షూటింగ్ కోసం ఖరీదైన కెమెరాలు తీసుకుని మోసం



సినిమా చిత్రీకరణకు ఖరీదైన కెమెరాలు తీసుకుని, రూ.1.80 కోట్ల బకాయిలు చెల్లించకుండా మోసానికి పాల్పడ్డారంటూ ప్రముఖ తమిళ నటుడు ఆర్య సహా 'అనంతన్ కాడు' చిత్రబృందంపై హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం, 'అనంతన్ కాడు' అనే చిత్రాన్ని నిర్మిస్తున్నప్పుడు హీరో ఆర్య, నిర్మాత వినోద్, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పలుమార్లు జూబ్లీహిల్స్ వెంకటగిరిలోని హైలాంకాలనీలోని తాహేర్ సినీ టెక్నిక్ సంస్థను సంప్రదించారు.సినిమా చిత్రీకరణకు అత్యాధునిక డిజిటల్ కెమెరాలు, లైటింగ్ యూనిట్లు, ఇతర పరికరాలు అందించాలని తాహేర్ సంస్థను కోరారు. అద్దె మొత్తాన్ని పూర్తి స్థాయిలో చెల్లిస్తామని, ఎలాంటి బకాయిలు ఉండవని పదే పదే హామీ ఇవ్వడంతో గతేడాది ఫిబ్రవరి 25వ తేదీన ఒప్పందం కుదుర్చుకున్నారు. హైదరాబాద్ నుంచి కేరళకు ఖరీదైన పరికరాలను సంస్థ తన సొంత వ్యయంతో తరలించింది.చిత్రీకరణ పూర్తయ్యే వరకు సంస్థ అందించిన పరికరాలను వినియోగించుకున్న మూవీ యూనిట్, ఒప్పందం ప్రకారం చెల్లించాల్సిన మొత్తం రూ.2.12 కోట్లల్లో రూ.1.80 కోట్లకు పైగా బకాయిలు చెల్లించలేదు. బకాయిలు ఉన్నట్లు లిఖిత పూర్వకంగా అంగీకరించి, సినిమా విడుదలకు ముందే మొత్తం చెల్లించి 'నో డ్యూస్ సర్టిఫికెట్' తీసుకుంటామని హామీ ఇచ్చినా మాట నిలబెట్టుకోలేదు.బకాయిల చెల్లింపుపై పలుమార్లు లేఖలు, వాట్సాప్ సందేశాలు, ఫోన్ కాల్స్ ద్వారా గుర్తు చేసినా, హీరో ఆర్య సహా చిత్రబృందం స్పందించ లేదని, పైగా కేరళలో కోర్టును ఆశ్రయించి వాస్తవాలను దాచిపెట్టి మధ్యంతర ఉత్తర్వులు కూడా తెచ్చుకున్నారని ఆ సంస్థ అకౌంటెంట్ జావేద్ అలీ జూబ్లీహిల్స్ పోలీసులకు శుక్రవారం సాయంత్రం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూబ్లీహిల్స్ పోలీసులు శనివారం పేర్కొన్నారు.

www.aksharatimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
గ్రేటర్ హైదరాబాద్, ఈస్ట్ గోదావరి, కాకినాడ జిల్లా, వెస్ట్ గోదావరి, ఏలూరు జిల్లా

## పటాన్‌చెరు గడ్డపై గూడెం మహిపాల్ రెడ్డి గర్జన

# కాంగ్రెస్ అరాచక పాలనపై సమర శంఖం






**పటాన్‌చెరు,జులై 12 .అక్షర టైమ్స్ : ప్రతినిధి ఎం.వీరేష్ పటాన్‌చెరు** గడ్డపై ఎప్పటికైనా తమదే పైచేయి అని, ఇక్కడ మరో పార్టీకి అవకాశం లేదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. పటాన్‌చెరు వేదికగా జరిగిన సభలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. రాష్ట్రంలో స్కామ్‌ల పాలన సాగుతోందని, ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. ?అలెర్ట్ అవ్వండి: గూడెం మహిపాల్ రెడ్డి రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బూత్ స్థాయి కార్యకర్తలను, ఆశావాహులను గూడెం మహిపాల్ రెడ్డి అప్రమత్తం చేశారు. ఎన్నికల్లో ఓట్ల నమోదులో అక్రమాలు జరిగే అవకాశం ఉందని, ఈ విషయంలో ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. బూత్ లెవల్ ఏజెంట్ల పనితీరుపై సీరియస్‌గా దృష్టి సారించాలని, లేని పక్షంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ప్రజల సొమ్ముతో కమిషన్ల కక్కుర్తి రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన గూడెం మహిపాల్ రెడ్డి, రేవంత్ రెడ్డి పాలనలో పేదల సంక్షేమం అటకెక్కిందని ఆరోపించారు. మూసీ సుందరీకరణ, పక్క రాష్ట్రాల్లో ప్రచారాలు, ఇతర వ్యర్థ ఖర్చులకు నిధులున్న ప్రభుత్వం, కళ్యాణ లక్ష్మి పథకానికి మాత్రం నిధులు ఇవ్వలేకపోతోందని మండిపడ్డారు. కమిషన్లు వచ్చే పనులకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన విమర్శించారు. మళ్ళీ మనదే జెండా సిగాచి ప్రమాద బాధితులకు ఇప్పటివరకు ఎటువంటి పరిహారం అందించని ప్రభుత్వం, ప్రజల భూములపై శిస్తు పెంచడానికి సిద్ధపడటం దారుణమని గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో అద్భుతంగా సాగిన అభివృద్ధిని కాంగ్రెస్ అస్తవ్యస్తం చేసిందని, ప్రజలు కాంగ్రెస్‌కు దూరం అవుతున్నారని ఆయన అన్నారు. పటాన్‌చెరుతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాలో అన్ని సీట్లు గెలుచుకోవడం ఖాయమని, రాబోయే రోజుల్లో తమదే విజయమని గూడెం మహిపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గూడెం మహిపాల్ రెడ్డి గారి నాయకత్వంలో పటాన్‌చెరు పటిష్టంగా ఉందని ఈ ఆర్టికల్ ద్వారా స్పష్టమవుతోంది. మీకు ఇంకేమైనా మార్పులు కావాలంటే తెలియజేయండి

## జానకి మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటు

**మధుర గాయానికి ఘననివాళులు**





**కావలి,జులై 12 .అక్షర టైమ్స్ :** ప్రముఖ గాయని మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటు ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కావలిలో ఉమెన్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఘన నివాళులు అర్పించారు. పగలే వెన్నెల కురిపించి, వెలుగుతూ ఉంటాను నీ దివ్వెగా అని మాటిచ్చి తరలిపోయిన సుమధుర గాయని జానకి అకస్మాత్తుగా మరణించడం సంగీత ప్రియులకు తీవ్ర విషాదాన్ని కలిగించింది అని, పసిపిల్లల నుండి వృద్ధుల గొంతువరకు తన స్వరాలను తగినట్లు పలికించడం జానకి కి మాత్రమే సాధ్యమైంది అని కొనియాడారు. "గోవుల్లు తెల్లన గోధూళి నల్లన " పాటలో పసివాడి స్వరం వింటే ఎవరైనా అది పాడింది పసివాడే అనిపించేలా భ్రమింపజేసిన జానకి, సంగీత ప్రపంచంలో నిజంగా ఆరని దీపమే, సుస్వర ఝురులు సర్వదా వినిపించేలా, యాభై వేల పాటలు పాడిన ఆమె భౌతికంగా మాత్రమే దూరమై తన స్వరామృతాన్ని మనకు మిగిల్చి వెళ్లిన అమరురాలు అని కొనియాడారు. బాల సుబ్రహ్మణ్యంని సినీ పరిశ్రమకు పరిచయం చేసిన ఆమె శ్రోతలకు వీనుల విందును అందింపజేశారు. దివిలో గంధర్వ గాయకులు ఘంటసాల - బాలసుబ్రహ్మణ్యం గార్లను కలుసుకుని ఆ లోకంలో కూడా కలిసి గానామృతాన్ని పంచేందుకు ఆమె కూడా దివికి చేరారు అన్నారు. పాడుతా తీయగా ద్వారా ఎందరో భావి గాయకులను అందించిన ఘనత వారందరికీ దక్కుతుంది అని, జానకిగారి మరణానికి చింతిస్తూ , వారికి శోకతప్త హృదయాలతో నివాళులర్పిచారు. కావలి ఉమెన్ ఫోర్స్ సి శారద, జి లావణ్య , కె కవిత, ఎం పార్వతీశంకర్ , ఎస్కే. ఫాతిమా, సుహాసిని తదితరులు నివాళులర్పించారు.

## ఐతంపాడు భూఆక్రమణ లను పట్టించుకోరా.?



**కావలి/దగదర్తి,జులై 12 .అక్షర టైమ్స్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలంలోని ఐతంపాడు గ్రామంలో ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురై ఉన్నాయి అనే విమర్శలు ఉన్నాయి. దాదాపు రెండు వందల ఎకరమేలు ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యాయని తెలుస్తుంది. గతంలో గ్రామస్థులు భూఆక్రమణలకు గురి కాకుండా రెండు లక్షల వ్యయంతో కందకాలు తవ్వించారు అని తెలిసింది. ఆ వర్గం కష్టార్జితం అక్రమార్కుల పరం అయింది అనే విమర్శలు ఉన్నాయి. రాజకీయ నాయకుల అండదండలతో కొందరు 10 ఎకరాల మేర ప్రభుత్వ భూమిలో వరి సాగు కూడ చేస్తుండగా, మరికొందరు జామాయిల్ తోటలు పెంచుతున్నారని సమాచారం ఉంది. రెవిన్యూ డివిజనల్ అధికారి, దగదర్తి మండల తహసీల్దార్ భూఆక్రమణ భూములను పరిశీలించి తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## వెడిచర్లలో రూ.40 లక్షలతో మాతమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ





**నెల్లూరు/గూడూరు,జులై 12 .అక్షర టైమ్స్ :** గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సూచనల మేరకు గూడూరు మండలం వెడిచర్ల గ్రామంలోని అరుంధతివాడలో ఉన్న మాతమ్మ అమ్మవారి దేవస్థానం నూతన నిర్మాణ పనులకు ఆదివారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంటా మధుకృష్ణ, సుబ్బారెడ్డి హాజరై కొబ్బరికాయ కొట్టి, వేదమంత్రోచ్చారణల నడుమ భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఇంజనీరు, తాపీ మేస్త్రి, విగ్రహ శిల్పితో మాట్లాడి ఆలయ నిర్మాణ పనులను నాణ్యతతో పాటు త్వరితగతిన పూర్తి చేయాలని తెల్పారు. వెడిచర్ల గ్రామంలోని అరుంధతివాడలో ఉన్న మాతమ్మ దేవస్థానం శిథిలావస్థకు చేరడంతో గ్రామ టీడీపీ నాయకుడు మారుబోయిన దామోదర్ ఈ విషయాన్ని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, టీటీడీ అధికారులతో మాట్లాడి ఆలయ నిర్మాణానికి రూ.40 లక్షల నిధులు మంజూరు చేయించారని దామోదర్ తెలిపారు. గ్రామ ప్రజలు, ఆలయ నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# షాబాద్ హత్యోదంతం మినిట్ టు మినిట్ జరిగిందిలా!

**మిస్టరీగా నిందితుడి ఆచూకీ**

**షాబాద్‌లో కిరాతకం - మానవ మృగంలా మారి రెండు కుటుంబాల గొంతులు కోసిన నిందితుడు రాజ్‌కుమార్**

**అరగంటలో ఆరు ప్రాణాలు తీసిన రాజ్‌కుమార్**



రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో శుక్రవారం రాత్రి జరిగిన ఆరుగురి హత్య ఘటన భయాందోళన రేపింది. షాబాద్ పరిధి దైవాలగూడకు చెందిన పార్వతి రాజ్‌కుమార్ మానవ మృగంలా మారి రెండు కుటుంబాల గొంతులు కోశాడు. శుక్రవారం రాత్రి 11 గంటల తర్వాత రాజ్‌కుమార్ కత్తితో కిరాతకాన్ని మొదలుపెట్టి, అరగంటలో ఆరు ప్రాణాలు తీశాడు. ఈ హత్యోదంతం సాగిందిలా.

11.05 : షాబాద్ పీఆర్ఆర్ స్టేడియం సమీపంలోని బాలిక ఇంట్లోకి నిందితుడు రాజ్‌కుమార్ ప్రవేశించాడు.

11.15 : ఇంట్లో బాలిక తల్లి, నానమ్మను చంపి బాలికను బెదిరించి తనతో పాటు తీసుకెళ్లి కారులో ఎక్కించాడు.

11.25 : కారులో దైవాలగూడ గ్రామ సమీపంలోని చెరువు వద్దకు బాలికను తీసుకెళ్లి గొంతు కోసి చంపాడు.

11.40: గ్రామంలోని తన ఇంటికి వెళ్లిన రాజ్‌కుమార్ భార్య, ఇద్దరు చిన్నారులను హతమార్చాడు.

11.45: తండ్రికి ఫోన్ చేసి ఆరుగురిని చంపిన విషయం చెప్పాడు.

11.50 : ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి పరారయ్యాడు.

నిందితుడు రాజ్‌కుమార్ ఆచూకీ ప్రశ్నార్థకంగా మారింది. నిందితుడి ఆచూకీ కోసం పోలీసులు 10 ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. సీసీ కెమెరాలు, ఇతర సమాచారం ఆధారంగా తిమ్మాపూర్ రైల్వేస్టేషన్ సమీపంలో నిందితుడు వదిలి వెళ్లిన కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. షాద్‌నగర్‌లో కారును అద్దెకు తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. రాజ్‌కుమార్ తల్లి ఊరిలో సన్నిహితులు, సమీప బంధువులు, కాల్‌డేటాలోని వ్యక్తులు ఉన్న ప్రాంతాల్లోనూ పోలీసులు గాలిస్తున్నారు. నిందితుడు ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చా అనే కోణంలోనూ పోలీసులు అనుమానిస్తున్నారు. శుక్రవారం రాత్రి వరుస హత్యల తర్వాత తన తండ్రికి ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటానని చెప్పినట్లు పోలీసులు తెలిపారు. గతేడాది అక్టోబరులో సైతం ఒకసారి ఆత్మహత్యాయత్నం చేసినట్లు స్థానికులు చెప్పారు. దీన్ని చూస్తే అతడు ఆత్మహత్యకు యత్నించే అవకాశముందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. రైలులో ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఉండొచ్చనే అంచనాతోనూ వేట కొనసాగిస్తున్నారు. ఈ వరుస హత్యల ఉదంతంలో బాలిక సోదరి (19) దీనస్థితి కన్నీరు పెట్టిస్తోంది. ఆ యువతి పుట్టుకతోనే దివ్యాంగురాలు. మొత్తం మంచానికే పరిమితమైన ఆమె కనీసం మాట్లాడలేదు. తల్లి, చెల్లి, నానమ్మ ఈ ముగ్గురి సాయం లేనిదే కనీసం నిలబడలేని పరిస్థితి. మానవ మృగం దాడికి దివ్యాంగురాలు మినహా మొత్తం కుటుంబం తుడిచి పెట్టుకుపోయింది. శనివారం ఉదయం బంధువులు ఆమెను చూపిస్తూ కన్నీరు మున్నీరుగా విలపించారు. పోలీసులు వచ్చినప్పుడు ఆమె ఇంట్లో నిస్సహాయంగా దీనంగా కనిపించడం ప్రతి ఒక్కరినీ వేదనకు గురి చేసింది. నిందితుడు పార్వతి రాజ్‌కుమార్ ఆరుగుర్ని కిరాతకంగా హతమార్చేంత ద్వేషం ఎందుకు పెంచుకున్నాడనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఇంటర్ చదివేటప్పుడు అదే గ్రామానికి చెందిన సరిత ఇంటికి ట్యూషన్‌కు వెళ్లాడు. ఆమె రాజ్‌కుమార్ కంటే వయసులో ఆరేళ్లు పెద్ద అయినా ప్రేమలో పడ్డాడు. పెద్దల్ని ఎదిరించి వివాహం చేసుకున్నాడు. పెళ్లయ్యాక రెండేళ్లు డ్రైవర్‌గా పని చేశాడు. ఆ తర్వాత పనిమానేసి మద్యం, జూదం వ్యసనాలకు అలవాటై రూ.2.5 కోట్లకు పైగా అప్పు చేశాడు. రుణదాతల ఒత్తిడి భరించలేక గతేడాది అక్టోబరులో ఆత్మహత్యాయత్నం చేశాడు. పొలం అమ్మి కొన్ని అప్పులు తీర్చామని రాజ్‌కుమార్ తండ్రి అరుణ్‌కుమార్ పోలీసులకు చెప్పాడు. ఇలా తనకున్న అప్పుల భారంతో సతమతమవుతూ భార్య మీద కోపం చూపించేవాడని పోలీసులు గుర్తించారు. రాజ్‌కుమార్‌పై పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. బాలిక, ఆమె తల్లి, నానమ్మ హత్యలపై బాలిక మేనమామ ఇచ్చిన ఫిర్యాదుతో ఒక కేసు నమోదైంది. సరిత, పరీక్షత్, దైవీక్షిత్‌ల మరణంపై సరిత అన్న సంజీవ్ ఫిర్యాదుతో మరో కేసు నమోదైంది.

# ‘మీరు చూపించిన మృతదేహం మా అబ్బాయిది కాదు’

**మణిదీప్ మిస్సింగ్ కేసులో నాటకీయ పరిణామాలు**

**కుటుంబీకులకు మెయిల్ ద్వారా సమాచారమిచ్చిన ఫిన్‌లాండ్ పోలీసులు**

**అక్కడికి వెళ్లేందుకు వీసా ఇవ్వట్లేదని బాధిత కుటుంబసభ్యుల ఆవేదన**

**భారత ప్రభుత్వమే న్యాయం చేయాలని కోరుతున్న యువకుడి తండ్రి**



హైదరాబాద్ వనస్థలిపురంలోని వైదేహినగర్‌కు చెందిన మణిదీప్ రెడ్డి అదృశ్యం కేసులో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఫిన్‌లాండ్‌లో మణిదీప్ రెడ్డి చనిపోయాడని, అతని మృతదేహం సముద్ర తీరంలో దొరికిందని అక్కడి పోలీసులు శుక్రవారం తల్లిదండ్రులకు మెయిల్ ద్వారా సమాచారం అందించారు. మృతదేహం వద్ద లభించిన పలు కార్డులను మెయిల్‌లో పంపించారు. మణిదీప్ బయోమెట్రిక్ సహాయంతో ఈ విషయాన్ని ధ్రువీకరించినట్లు పోలీసులు పేర్కొన్నారు. అయితే విద్యార్థి తండ్రి ముత్యంరెడ్డి మాత్రం దీనిని నమ్మట్లేదు. లభించిన మృతదేహం తమ కుమారుడిది కాదంటున్నారు. తమ కుమారుడు మే 5న అదృశ్యమయ్యాడని, 65 రోజుల తర్వాత సముద్ర తీరంలో మృతదేహం ఎలా లభిస్తుందని మణిదీప్ తండ్రి ప్రశ్నిస్తున్నారు. అతని ఆచూకీ కోసం ఇక్కడి హైకోర్టులో పిటిషన్ వేశామని తెలిపారు. ఫిన్‌లాండ్‌లో ఉన్న నిబంధనల ప్రకారం మూడు వారాల్లో కేసు పూర్తి చేయాల్సి ఉంటుందని, అందుకే అక్కడి అధికారులు ఎవరిదో మృతదేహం తమ కుమారుడిదిగా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తమకు ఫిన్‌లాండ్‌కు చెందిన ఓ వ్యక్తిపై అనుమానం ఉందని తెలిపినా పోలీసులు విచారణ చేయలేదని మణిదీప్ తండ్రి పేర్కొన్నారు. కుమారుడి ఆచూకీ కోసం ఫిన్‌లాండ్‌కు వచ్చేందుకు అనుమతించాలని కోరినా, ఆ దేశం వీసా ఇవ్వలేదని వాపోయారు. తమకు భారత ప్రభుత్వమే న్యాయం చేయాలని ఆ తండ్రి కోరుతున్నారు. ఉన్నత చదువుల కోసమని మణిదీప్ రెడ్డి 2025లో ఫిన్‌లాండ్‌కు వెళ్లాడు. అక్కడ లాతీ పట్టణంలోని ఎల్‌యూటీ యూనివర్సిటీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మే నెల 1 నుంచి కుటుంబ సభ్యుల ఫోన్‌కు స్పందించకపోవటంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు. అనుమానం వచ్చి ఫిన్‌లాండ్‌లోని స్నేహితులు, తెలిసిన వారిని రూమ్‌కు, కాలేజీకి పంపించారు. అక్కడ ఎలాంటి సమాచారం లభించలేదు. దీంతో లాతీ పట్టణంలో మే 5న అదృశ్యం కేసు నమోదు చేయించారు. అయితే అక్కడి పోలీసులు కేసుపై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో తండ్రి ముత్యంరెడ్డి బండారు దత్తాత్రేయ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని సహాయం కోరారు. ఫిన్‌లాండ్ పోలీసులు తమ కుమారుడి అదృశ్యం కేసులో విచారణ చేసేలా చొరవ చూపాలని కోరారు. అయినా ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో తమ కుమారుడి అదృశ్యంపై కేసు నమోదు చేసినా చర్యలు తీసుకోట్లేదంటూ తల్లిదండ్రులు జి.మర్ణత, ముత్యంరెడ్డిలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై కోర్టు అదృశ్యంపై ఇచ్చిన ఫిర్యాదుపై తీసుకున్న చర్యలు వివరించాలంటూ కేంద్రం, ఫిన్‌లాండ్‌లోని భారత రాయబార కార్యాలయం, తెలంగాణ పోలీసులు తదితరులకు నోటీసులు జారీ చేసింది. అయితే ఈ కేసును జూన్ 22న ఫిన్‌లాండ్ ఎన్‌ఐఏకు అప్పగించినట్లు కేంద్రం ఈ నెల 3న హైకోర్టుకు నివేదించింది. వాదనలు విన్న న్యాయమూర్తి జులై 16కు వాయిదా వేశారు. కోర్టులో విచారణకు మరో 4 రోజులు ఉండగా, తాజాగా మణిదీప్ మృతదేహం దొరికిందంటూ ఫిన్‌లాండ్ పోలీసులు అతడి తల్లిందండ్రులకు సమాచారం ఇచ్చారు.

# లోక్ అదాలత్‌లకు భారీ స్పందన

**ఒక్క రోజే 2,65,279 పైగా కేసులు పరిష్కారం**

**రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్‌లకు భారీ స్పందన**

**శనివారం ఒక్క రోజే 2,65,279 పైగా కేసులు పరిష్కారం**

**రూ.217 కోట్లకు పైగా పరిహారం చెల్లింపునకు అవార్డుల జారీ**



జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్‌లకు భారీ స్పందన లభించింది. శనివారం ఒక్క రోజే 2లక్షల 65వేల 279 పైగా కేసులు పరిష్కారం అయ్యాయి. అదే విధంగా రూ.217 కోట్లకు పైగా పరిహారం చెల్లింపునకు అవార్డులు జారీ చేశారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, ఏపీ న్యాయసేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడు జస్టిస్ రవినాథ్ తిల్హరి, హైకోర్టు న్యాయసేవల కమిటీ ఛైర్మన్ జస్టిస్ బట్టు దేవానంద్ మార్గదర్శకాల్లో రాష్ట్రంలోని దిగువ న్యాయస్థానాల్లో శనివారం 420 లోక్ అదాలత్ బెంచ్‌లు నిర్వహించారు. హైకోర్టు ప్రాంగణంలో ఏపీ హైకోర్టు న్యాయసేవల కమిటీ ఆధ్వర్యంలో మొత్తం 5 లోక్ అదాలత్ బెంచ్‌లను నిర్వహించారు. జస్టిస్ తర్లాడ రాజశేఖరరావు, జస్టిస్ వెంకట జ్యోతిర్మయి, జస్టిస్ జగడం సుమతి, జస్టిస్ కుంచం మహేశ్వరరావు, జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ ఆయా బెంచ్‌లకు అధ్యక్షత వహించారు. 135 కేసులను పరిష్కరించారు. రూ.6.06 కోట్ల పరిహారం అందజేసేందుకు అవార్డులు జారీ చేశారు. మరోవైపు విశాఖపట్నంలోని రుణ వసూళ్ల ట్రైబ్యునల్ బెంచ్‌లో 29 కేసులను పరిష్కరించి, 50.46 కోట్ల రూపాయల పరిహార చెల్లింపునకు అవార్డులు జారీ చేశారు. లోక్ అదాలత్ విజయవంతం కావడానికి సహకరించిన న్యాయవాదులు, పోలీసు, ఎక్సైజ్, ఇతర శాఖల అధికారులు, కక్షిదారులు, బీమా సంస్థలు, సమన్వయ సిబ్బందికి న్యాయసేవాధికార సంస్థ బీఎస్‌వీ హిమబిందు, హైకోర్టు న్యాయసేవల కమిటీ కార్యదర్శి జి.మాలతి, న్యాయసేవాధికార సంస్థ డిప్యూటీ సెక్రటరీ అమర రంగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 12,829 కేసులు విజయవంతంగా పరిష్కారమైనట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక తెలిపారు. ఈ కేసుల విచారణ కోసం జిల్లా వ్యాప్తంగా మొత్తం 26 బెంచ్‌లను ఏర్పాటు చేశామన్నారు. భేషజాలకు పోకుండా ఇరువర్గాలు రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడం వల్ల సమన్యాయం జరుగుతుందని అన్నమయ్య జిల్లా పీలేరు 11వ జిల్లా అదనపు న్యాయమూర్తి కె.మహేష్ అన్నారు. పీలేరు న్యాయస్థానాల ప్రాంగణంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ ప్రారంభ సమావేశంలో న్యాయమూర్తి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 3 బెంచ్‌ల ద్వారా మొత్తం 1,827 కేసులు పరిష్కారమయ్యాయి. కాగా, రూ.1,00,48,268 చెల్లింపులకు పరిష్కారం లభించింది. ఈ కార్యక్రమంలో 11వ సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ పెద్దఖాసీం, జూనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ జియావుద్దీన్, ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి శారద, న్యాయవాదుల సంఘ అధ్యక్షులు పురుషోత్తంరెడ్డితో పాటు న్యాయవాదులు సుధాకర్‌రెడ్డి, సీవీరెడ్డి, వెంకట్‌రమణారెడ్డి, రాజేంద్రబాబు, చాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# షూటింగ్ కోసం ఖరీదైన కెమెరాలు తీసుకుని మోసం



సినిమా చిత్రీకరణకు ఖరీదైన కెమెరాలు తీసుకుని, రూ.1.80 కోట్ల బకాయిలు చెల్లించకుండా మోసానికి పాల్పడ్డారంటూ ప్రముఖ తమిళ నటుడు ఆర్య సహా ‘అనంతన్ కాదు’ చిత్రబృందంపై హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం, ‘అనంతన్ కాదు’ అనే చిత్రాన్ని నిర్మిస్తున్నప్పుడు హీరో ఆర్య, నిర్మాత వినోద్, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పలుమార్లు జూబ్లీహిల్స్ వెంకటగిరిలోని హైలాంకాలనీలోని తాహేర్ సినీ టెక్నిక్ సంస్థను సంప్రదించారు. సినిమా చిత్రీకరణకు అత్యాధునిక డిజిటల్ కెమెరాలు, లైటింగ్ యూనిట్లు, ఇతర పరికరాలు అందించాలని తాహేర్ సంస్థను కోరారు. అద్దె మొత్తాన్ని పూర్తి స్థాయిలో చెల్లిస్తామని, ఎలాంటి బకాయిలు ఉండవని పదే పదే హామీ ఇవ్వడంతో గతేడాది ఫిబ్రవరి 25వ తేదీన ఒప్పందం కుదుర్చుకున్నారు. హైదరాబాద్ నుంచి కేరళకు ఖరీదైన పరికరాలను సంస్థ తన సొంత వ్యయంతో తరలించింది. చిత్రీకరణ పూర్తయ్యే వరకు సంస్థ అందించిన పరికరాలను వినియోగించుకున్న మూవీ యూనిట్, ఒప్పందం ప్రకారం చెల్లించాల్సిన మొత్తం రూ.2.12 కోట్లల్లో రూ.1.80 కోట్లకు పైగా బకాయిలు చెల్లించలేదు. బకాయిలు ఉన్నట్లు లిఖిత పూర్వకంగా అంగీకరించి, సినిమా విడుదలకు ముందే మొత్తం చెల్లించి ‘నో డ్యూస్ సర్టిఫికెట్’ తీసుకుంటామని హామీ ఇచ్చినా మాట నిలబెట్టుకోలేదు. బకాయిల చెల్లింపుపై పలుమార్లు లేఖలు, వాట్సాప్ సందేశాలు, ఫోన్ కాల్స్ ద్వారా గుర్తు చేసినా, హీరో ఆర్య సహా చిత్రబృందం స్పందించ లేదని, పైగా కేరళలో కోర్టును ఆశ్రయించి వాస్తవాలను దాచిపెట్టి మధ్యంతర ఉత్తర్వులు కూడా తెచ్చుకున్నారని ఆ సంస్థ అకౌంటెంట్ జావేద్ అలీ జూబ్లీహిల్స్ పోలీసులకు శుక్రవారం సాయంత్రం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూబ్లీహిల్స్ పోలీసులు శనివారం పేర్కొన్నారు.

# దేశ వైద్య సాంకేతిక రంగంలో ముందడుగు

**విశాఖలో క్యాథల్యాబ్ పరికరాల తయారీ**

**వైద్య సాంకేతిక రంగంలో మరో ముందడుగు**

**ఏపీ మెడ్‌టెక్ జోన్‌లో కార్డియాక్ క్యాథ్‌ల్యాబ్ పరికరాల తయారీ కేంద్రం**

**సీడీఎస్‌సీవో నుంచి అనుమతి**




విశాఖపట్నం వేదికగా దేశ వైద్య సాంకేతిక రంగంలో ఒక చారిత్రాత్మక ముందడుగు పడింది. మేకిన్ ఇండియా స్ఫూర్తితో విశాఖలోని ఏపీ మెడ్‌టెక్ జోన్ (ఆమ్‌టీజెడ్)లో అత్యాధునిక కార్డియాక్ కాథెటరైజేషన్ ల్యాబొరేటరీ (క్యాథ్‌ల్యాబ్) పరికరాల తయారీ షురూ కానుంది. ప్రముఖ వైద్య పరికరాల సంస్థ ‘ఇన్నోవల్యూషన్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్’కు జాతీయ ఔషధాల నాణ్యత, నియంత్రణ సంస్థ నుంచి అధికారికంగా లైసెన్స్ లభించింది. ఇటీవల కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈ ప్రతిష్ఠాత్మక కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం భారతదేశం అంతటా కేవలం 4 వేల క్యాథ్‌ల్యాబ్‌లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఫలితంగా కార్డియాక్ ఇమేజింగ్ వంటి అధునాతన గుండె చికిత్సలు కేవలం పెద్ద నగరాలకే పరిమితమవుతున్నాయి. ఈ కొరతను అధిగమించేందుకు ఐహెచ్‌పీఎల్ సంస్థ ఇక్కడ అత్యాధునిక కార్డియాక్ ఇమేజింగ్ సిస్టమ్‌లను స్వదేశీ సాంకేతికతతో తయారు చేయనుంది. స్థానికంగానే ఉత్పత్తి జరగడం వల్ల ఆసుపత్రులకు ఈ పరికరాలు తక్కువ ధరలకే లభిస్తాయి. ఇది సామాన్యుడికి సైతం గుండె వైద్య చికిత్సను మరింత చేరువ చేయనుంది. మెడ్‌టెక్ జోన్ సాధించిన ఈ అరుదైన మైలురాయిపై సీఈవో, ఎండీ జితేంద్రశర్మ తీవ్ర హర్షం వ్యక్తంచేశారు. దేశీయ మెడ్‌టెక్ ఎకోసిస్టం పటిష్ఠమైన ఎదుగుదలకు ఈ అనుమతి ఒక నిదర్శనమని ఆయన కొనియాడారు. ఐహెచ్‌పీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ అగర్వాల్ మాట్లాడుతూ ఈ లైసెన్స్ తమ సంస్థ ప్రయాణంలో అత్యంత కీలకమైన ఘట్టమన్నారు. ఇది కేవలం ఒక పారిశ్రామిక అభివృద్ధి మాత్రమే కాదని, దేశవ్యాప్తంగా ఎంతోమంది ప్రాణాలను కాపాడే గుండె చికిత్సలను వేగంగా అందుబాటులోకి తీసుకురావడమని అభిప్రాయపడ్డారు. విశాఖపట్నంలోని ఏపీ మెడ్‌టెక్ జోన్ (ఆమ్‌టీజెడ్) దేశ వైద్య సాంకేతిక రంగంలో మరో కీలక అడుగు వేసింది. వైద్య పరికరాల తయారీకి అవసరమైన అంతర్జాతీయ స్థాయి నిపుణులను తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి దీనికి అరుదైన గౌరవం దక్కింది. కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ పరిధిలోని ‘నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్’ (చీజఎజు) విశాఖ మెడ్‌టెక్ జోన్‌కు ‘బయోమెడికల్ స్కిల్ అవార్డింగ్ బాడీ’గా అధికారిక గుర్తింపునిచ్చింది. ఈ మేరకు దిల్లీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఇరుసంస్థల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ సరికొత్త గుర్తింపుతో మెడ్‌టెక్ జోన్ క్యాంపస్‌లో లేదా దాని పర్యవేక్షణలో నడిచే శిక్షణ పొందిన అభ్యర్థులకు మూల్యంకనం చేసి ఎన్ఎస్‌క్యూఎఫ్ ప్రమాణాలతో కూడిన ధ్రువపత్రాలు జారీ చేసే అధికారం లభించింది. వైద్య పరికరాల తయారీ రంగంలో మారుతున్న సాంకేతికత, శ్రామిక శక్తి అవసరాలకు అనుగుణంగా మెడ్‌టెక్ జోన్ ఒక ప్రత్యేక కోర్సును డిజైన్ చేసింది. ఏఎంటీజెడ్ రూపొందించిన ఈ ప్రొడక్షన్ అసోసియేట్ మాన్యుఫ్యాక్చరింగ్ (మెడికల్ డివైజ్) ఎన్ఎస్‌క్యూఎఫ్ లెవెల్ 4.5 కోర్సుకు ఎన్‌సీవీఈటీ అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ సరికొత్త శిక్షణా కార్యక్రమాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలతో పాటు దేశీయ వైద్య పరికరాల రంగానికి భారీగా ఊతం లభించనుంది.

## ప్రథమ చికిత్స, ఆక్సిజన్ అందకపోవడం వల్లే ప్రాణనష్టం పెరిగింది

**వియత్నాం ప్రమాదంపై ప్రత్యక్ష సాక్షులు**

**వియత్నాంలో పడవ బోల్తాపడి 15 మంది దుర్మరణం**

**డిస్ట్రిబ్యూటర్లను పర్యటనకు తీసుకెళ్లిన మొబైల్ సంస్థ**

**ద్వీపానికి వెళ్లి తిరిగొస్తుండగా తిరగబడిన పడవ - మృతుల్లో ముగ్గురు ఏపీ వాసులు**



ఆనందంగా సాగాల్సిన విహారయాత్ర పెనువిషాదాన్ని మిగిల్చింది. విదేశీ పర్యటనలో ఉన్నామన్న వారి సంతోషం క్షణాల్లోనే ఆవిరైపోయింది. మట్నబైల్ సంస్థ ఇచ్చిన బహుమతి వారి పాలిట శాపంగా మారింది. వియత్నాంలోని అందాల దీవిలో 32 మంది తనివితీరా విహరిస్తుండగా, పడవ ప్రమాదానికి గురై 15 మంది భారతీయ పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో ఏపీకి చెందిన ముగ్గురు, తమిళనాడుకు చెందిన పది మందితో పాటు కేరళకు చెందిన ఇద్దరు చనిపోయినట్లు భారత ఎంబసీ వెల్లడించింది. ఈ ఘోర దుర్ఘటన నుంచి 21మంది ప్రాణాలతో బయటపడ్డారు. వియత్నాంలో అతిపెద్ద దీవి ఫూ క్వాక్ పర్యాటక ఆకర్షణల్లో ఒకటి. ఇచ్చిన లక్ష్యాలను చేరుకోవడంతో తమ డిస్ట్రిబ్యూటర్లను లావా మొబైల్ సంస్థ వియత్నాం పర్యటనకు తీసుకెళ్లింది. 36 మందితో ఉన్న స్పీడ్‌బోటులో నలుగురు సిబ్బంది కాగా, 32 మంది భారతీయ పర్యాటకులు ఉన్నారు. సంతోషంగా సాగిపోతున్న వారి ప్రయాణంలో రాకాసి అలల రూపంలో మృత్యువు కబళించింది. తిరిగి వస్తుండగా తీరానికి 400 మీటర్ల దూరంలో బోటు ఒక్కసారిగా తిరగబడింది. ఈ దుర్ఘటనలో 15 మంది భారతీయులు జలసమాధి అయ్యారు. మృతుల్లో 13 మంది పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. 21 మంది సురక్షితంగా బయటపడ్డారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పడవ బోల్తా పడిన దుర్ఘటనలో ఏపీకి చెందిన ముగ్గురు మృతి చెందారు. మృతులు మచిలీపట్నానికి చెందిన గెల్లి జయలక్ష్మి, కడపకు చెందిన ముడియం శ్రీధర్, సత్యసాయి జిల్లా వాసి నల్లపేట రవితేజ ఉన్నారు. వారి కుటుంబాల్లో విషాదఛాయలు అలముకున్నాయి. జయలక్ష్మి భర్త గెల్లి కిషోర్ పరిస్థితి విషమంగా ఉంది. వియత్నాం బోటు ప్రమాదంలో సరైన ప్రథమ చికిత్స, సీపీఆర్, ఆక్సిజన్ అందకపోవడం వల్లే ప్రాణనష్టం పెరిగిందని తెలుగు రాష్ట్రాల ప్రత్యక్ష సాక్షులు వాపోయారు. కళ్ల ముందే సహచరులు నీట మునుగుతుంటే విలవిల్లాడామని, సహాయక చర్యలు, వైద్యం అందడంలో తీవ్ర జాప్యం జరిగిందని కన్నీటి పర్యంతమయ్యారు. ప్రమాదానికి గురైన బోటు వెనకున్న మరో మూడు బోట్లలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మరికొందరు ఎక్కారని చెప్పారు. కళ్ల ముందే ప్రమాదం తేరుకోలేకపోయా: “మా కళ్ల ముందే ప్రమాదం జరగడంతో షాక్‌కు గురయ్యాం” అని గొల్ల సాయినవీన్ తెలిపారు. ప్రకాశం జిల్లా కందుకూరుకు చెందిన సాయినవీన్ కూడా వియత్నాం పర్యటనకు వెళ్లారు. “దక్షిణాది నుంచి 110 మంది పర్యటనకు వెళ్లాం. శనివారం ఉదయం ఐలాండ్‌కు చేరుకున్నాం. 2 గంటల తర్వాత తిరుగు ప్రయాణమయ్యాం. మొదటి పడవలో ఎక్కువమంది తమిళనాడు వారు ఎక్కారు. రెండోదాంట్లో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల వారు ఎక్కాలి. రెండు, మూడు నిమిషాల్లోనే మొదటి పడవ బోల్తాపడింది. 3 గంటల పాటు ఇతర పడవలను ఐలాండ్ వద్దకు రానివ్వలేదు. అనంతరం ప్రభుత్వ పడవలు వచ్చి మమ్మల్ని బయటకు తీసుకొచ్చాయి” అని నవీన్ వివరించారు. హోటల్ నుంచి మమ్మల్ని బయటకు వెళ్లనీయట్లేదని విజయవాడకు చెందిన మహిపాల్ ప్రత్యక్ష సాక్షి తెలిపారు. మచిలీపట్నానికి చెందిన కిశోర్‌తో పాటు మరికొందరు గాయపడి, చికిత్స పొందుతున్నారంటున్నారు. వారిని చూసేందుకు ఆసుపత్రికి వెళ్దామన్నా పంపించడం లేదని వాపోయారు. వారి పరిస్థితేంటో తెలియట్లేదని, మా సహచర డిస్ట్రిబ్యూటర్లు పలువురు ప్రాణాలు కోల్పోయారన్న షాక్‌లో నుంచి తేరుకోలేకపోతున్నామన్నారు. “శనివారం ఉదయం 10.30 గంటల సమయంలో ఒక్కోదానిలో 32 మంది చొప్పున 4 బోట్లలో మొత్తం 108 మంది ఫూ క్వాక్ ద్వీపానికి వెళ్లాం. తిరుగుప్రయాణంలో అలల ఉద్ధృతి, గాలులు ఎక్కువగా ఉండటం వల్ల ఒక బోటు ఊగింది. అందులో ఉన్నవారంతా ఒకే వైపునకు వచ్చేయటంతో అది పూర్తిగా ఒరిగి, బోల్తా పడిపోయింది. మా కళ్ల ముందే అందులో ఉన్నవారంతా మునిగిపోయారు. సహాయక బృందాలు మొత్తం 32 మందిని కాపాడగలిగాయి. బోటు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగింది. ఈ నెల 8న హైదరాబాద్ నుంచి బయల్దేరి వియత్నాం వచ్చామని ప్రత్యక్షసాక్షి తెలిపారు. ఆదివారం ఉదయం తిరుగుప్రయాణమవ్వాలి, కానీ ఇంతలోనే ఘోరం జరిగిపోయిందన్నారు. మునిగిపోయినవారిని బయటకు తీసుకొచ్చి, ఆసుపత్రికి తరలించేసరికి అక్కడ డ్యూటీలో ఒక్క డాక్టర్ కూడా లేరని చెప్పారు. చాలాసేపటి తర్వాత వైద్యులు వచ్చారు. రెస్క్యూ చేసిన వెంటనే సీపీఆర్ చేసుంటే కొంతమంది ప్రాణాలు కాపాడగలిగేవాళ్లమన్నారు. మేం కొంత ప్రయత్నించినా ఫలితం లేకపోయిందన్నారు.

## ఇంటికి అందం తెస్తాయని ఇలాంటి ఫోటోలు గోడకు పెడితే ప్రతికూల శక్తికి ఆహ్వానం చెప్పినట్లే..



చాలా మంది తమ ఇళ్ల అందాన్ని పెంచడానికి అందమైన ఫోటోలను ఇళ్ల గోడలపై వేలాడదీస్తారు. తమ ఇళ్ల గోడలపై ప్రత్యేకంగా కనిపించే తాజ్ మహల్, బుద్ధుడు, పువ్వులు, జంతువుల ఫోటోలను వేలాడదీస్తారు. అయితే వాస్తు శాస్త్రం ప్రకారం ఈ ఫోటోలలో కొన్నింటిని ఇంట్లో ఉంచుకోవడం వల్ల ప్రతికూల శక్తి వ్యాపిస్తుంది. కనుక వాస్తు ప్రకారం ఇంటి గోడలపై ఏ ఫోటోలను వేలాడదీయకూడదో చూద్దాం. సాధారణంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి అందాన్ని పెంచేందుకు తమ ఇంటి గోడలపై వివిధ రకాల ఫోటోలను (గోడ ఫ్రేమ్‌లు) వేలాడదీస్తారు. ఈ ఫోటోలు ఇంటి అందాన్ని పెంచడమే కాదు ఇంట్లో సానుకూలత, ప్రతికూలతను వ్యాప్తి చేసే శక్తిని కలిగి ఉంటాయి. అవును కొన్ని ఫోటోలు ఇంటికి శ్రేయస్సును తెస్తాయి. అయితే ఇంట్లో వేలాడదీసిన కొన్ని ఫోటోలు ప్రతికూలతను వ్యాపింపజేస్తాయి. అయితే చాలా మందికి ఇంట్లో ఏ ఫోటోలు ఉంచాలో, ఏవి పెట్టుకోకూడదో తెలియదు. ఈ రోజు వాస్తు శాస్త్రం ప్రకారం ఇంట్లో ప్రతికూల శక్తిని వ్యాప్తి చేసే ఏ ఫోటోలు ఇంటి గోడలకు వేలాడదీయ కూడదో ఈ రోజు తెలుసుకుందాం..

### ఇంటి గోడలపై ఎలాంటి ఫోటోలను వేలాడదీయకూడదంటే

**యుద్ధ చిత్రాలు:** యుద్ధానికి సంబంధించిన ఫోటోలు లేదా వేటకు సంబంధించిన చిత్రాలు ఇంట్లో ఉంచకూడదని అంటారు. అవి ఎల్లప్పుడూ ఇంట్లో అశాంతిని కలిగిస్తాయి. ఇంట్లో అసమ్మతి పరిస్థితిని కూడా సృష్టిస్తాయి.

**తాజ్ మహల్ ఫోటో:** కొంతమంది ప్రేమకు చిహ్నంగా తాజ్ మహల్ ఫోటోను ఇంట్లో ఉంచుకుంటారు. అయితే ఈ ఫోటోను ఇంట్లో ఉంచకూడదు. వాస్తు ప్రకారం సమాధి చిత్రాన్ని ఉంచుకోవడం వల్ల ఇంట్లో ప్రతికూల శక్తి వ్యాపిస్తుందని చెబుతారు.

**దూకుడుతో ఉన్న జంతువుల చిత్రాలు:** బాధ, విచారం, కోపం భావాలను చూపించే ఫోటోలను ఇంటి గోడలపై వేలాడదీయకూడదు. అలాగే దూకుడు జంతువుల చిత్రాలను ఇంటి గోడలపై వేలాడదీయకూడదు. ఇవి ప్రతికూలతను పెంచుతాయి. కనుక ఎల్లప్పుడూ ఆనందాన్ని సూచించే ఫోటోలను మాత్రమే ఉంచుకోవాలి.


**ఏడుస్తున్న శిశువు ఫోటో:** ఇంటి గోడపై ఏడుస్తున్న శిశువు ఫోటోను ఎప్పుడూ వేలాడదీయకండి. అలా చేయడం వల్ల ఇంట్లో ప్రతికూల శక్తి పెరుగుతుంది.

**మునిగిపోతున్న ఓడ:** కొంతమంది తమ ఇంటి గోడకు మునిగిపోతున్న ఓడ ఫోటోను వేలాడదీస్తారు. అయితే ఇలాంటి ఫోటోలు ఇంట్లో ప్రతికూల శక్తిని పెంచి అశాంతికి కారణమవుతాయి. ఇది ఇంటి ఆర్థిక పరిస్థితిపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

**గులాబీ మొక్క:** కొంతమందికి గులాబీ మొక్కలు అంటే ఇష్టం. అందుకే తమ ఇంటి గోడపై గులాబీ మొక్కల ఫోటోను కూడా వేలాడదీస్తారు. అయితే, ముళ్ళు ఉన్న ఈ మొక్కల ఫోటో ఇంట్లో ప్రతికూల శక్తిని పెంచుతుందని, ఇది ఆర్థిక నష్టానికి కూడా దారితీస్తుందని చెబుతారు.

**జలపాత చిత్రం:** కొంతమంది ఇంట్లో గోడకు జలపాతాల ఫోటోలను వేలాడదీస్తారు. వాస్తు శాస్త్రం ప్రకారం ఈ ఫోటోలను ఇంట్లో ఉంచడం మంచిది కాదు. ఎందుకంటే ఇది ఆర్థిక సంక్షోభానికి కారణమవుతుంది. నీరు ప్రవహించినట్లే ఇంటి నుంచి కూడా డబ్బు ప్రవహిస్తూ వెళ్ళిపోతుందని నమ్మకం.

## 40ల లోనూ 20లా కనిపించాలంటే.. శనగపిండిలో ఇది మిక్స్ చేసి ప్యాక్ వేస్తే సరి..!



అవును ప్రతి వంటింట్లోనూ తప్పనిసరిగా ఉండే బేసన్ అంటే.. శనగపిండితో మీ అందానికి మరింత మెరుగులు తెలస్తుందని మీకు తెలుసా..? శనగపిండి చర్మానికి మంచి గ్లోని అందిస్తుంది. చర్మానికి టైట్ నెస్ ను అందిస్తుంది. బేసన్‌తో మొహం కడుక్కోవడం వల్ల చర్మంలోని మృతకణాలు తొలగిపోతాయి. ఇందుకోసం ఏం చేయాలంటే.. వయసు పెరిగే కొద్దీ మొహంపై ముడతలు, కొంచెం నలుపు రంగు వచ్చేస్తుంటాయి. అయితే దీనికి మంచి పరిష్కారం మీ కిచెన్‌లోనే దొరుకుతుందనే విషయం తెలిస్తే ఆశ్చర్యపోతారు. అవును ప్రతి వంటింట్లోనూ తప్పనిసరిగా ఉండే బేసన్ అంటే.. శనగపిండితో మీ అందానికి మరింత మెరుగులు తెలస్తుందని మీకు తెలుసా..? శనగపిండి చర్మానికి మంచి గ్లోని అందిస్తుంది. చర్మానికి టైట్ నెస్ ను అందిస్తుంది. బేసన్‌తో మొహం కడుక్కోవడం వల్ల చర్మంలోని మృతకణాలు తొలగిపోతాయి. ఇందుకోసం ఏం చేయాలంటే.. ఒక స్పూన్ బేసన్‌లో అర టీస్పూన్ గంధం లేదా పసుపు, కొద్దిగా పాలు తీసుకుని బాగా మిక్స్ చేసుకోవాలి. ఇది చక్కటి ఫేస్ ప్యాక్‌లా మారుతుంది. ఈ పేస్ట్‌ను ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడుక్కోవాలి. వారం లో మూడు సార్లు ఇలా వాడితే మంచి రిజల్ట్ ఖాయంగా కనిపిస్తుంది. శనగపిండితో చేసి వాడే ఫేస్‌ప్యాక్ చర్మాన్ని బిగువుగా ఉంచుతుంది. ముఖంపై ముడతలను తగ్గిస్తుంది. క్రమంగా వయసు తగ్గినట్లుగా చూపిస్తుంది. ఈ ఫేస్ ప్యాక్ సహజమైన ఇంట్లోని పదార్థాలతో చేయటం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా అందరూ వాడొచ్చు. ఈ ప్యాక్‌ను వారం లో 3 సార్లు వాడండి. మూడో వారానికి మీరు మీ చర్మంలో తేడా గమనించగలుగుతారు.

## వాల్‌నట్స్ తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్ని లాభాలో మీకు తెలుసా..? ఆ 3 రోగాలు ఫసక్..!



రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతాయి. వాల్‌నట్‌లలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో వాల్‌నట్లు తినడం వల్ల జీర్ణవ్యవస్థ బాగుంటుంది. వాల్‌నట్ చర్మాన్ని మెరిపిస్తుంది, ముడతలు తగ్గిస్తుంది. ఉదయం ఖాళీ కడుపున 2 వాల్‌నట్లు నానబెట్టినవి తీసుకోవాలి. వాల్‌నట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి బోలెడు లాభాలు కలుగుతాయని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల ఎంతో ఆరోగ్యం అంటున్నారు. ఇందులో ఉండే విటమిన్ లు డయాబెటిస్, బరువు తగ్గించడం, ఎముకలను దృఢంగా ఉంచడంలో కీలక ప్రాత పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వాల్‌నట్స్ తినటం వల్ల కలిగే మరిన్ని లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. వాల్‌నట్లు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వాల్‌నట్స్‌లో ఒమెగా-3 ఫ్యాటి యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచి మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. వాల్‌నట్‌లలోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరచడానికి, జ్ఞాపకశక్తిని పెంచడానికి సహాయపడతాయి. రోజు రెండు వాల్‌నట్స్ తినటం వల్ల దీనిలోని యాంటీఆక్సిడెంట్లు కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. వాల్‌నట్‌లు ఫైబర్, ప్రోటీన్‌లకు గొప్ప మూలం, ఇవి మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది బరువు తగ్గడానికి దోహదం చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతాయి. వాల్‌నట్‌లలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో వాల్‌నట్లు తినడం వల్ల జీర్ణవ్యవస్థ బాగుంటుంది. వాల్‌నట్ చర్మాన్ని మెరిపిస్తుంది, ముడతలు తగ్గిస్తుంది. ఉదయం ఖాళీ కడుపున 2 వాల్‌నట్లు నానబెట్టినవి తీసుకోవాలి.

## ఏ రాష్ట్రానికి ఎంత తీర ప్రాంతం ఉంది? అతి ఎక్కువ దేనికో తెలుసా.?















మూడు వైపుల నీరు ఓ వైపు భూమి కలిగి ఉన్న కారణంగా మన భారతదేశాన్ని ద్వీపకల్పం అంటారు. దేశంలో మొత్తం 7516.6 కిలోమీటర్ల తీరప్రాంతం కలిగి ఉంది. అయితే ఈ రాష్ట్రం ఎంత కలిగి ఉంది.? అతి ఎక్కువ తీరప్రాంతం కలిగి ఉన్న రాష్ట్రం ఏంటి.? ఈరోజు ఈ స్టోరీలో వివరంగా తెలుసుకుందాం. 7 కిలోమీటర్లు ఉంది. ఎక్కువ సముద్ర తీర ప్రాంతం ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. ఈ రాష్ట్రానికి ఉన్న తీరం 973.7 కి. మీ. గుజరాత్ రాష్ట్రంలో దేశంతో అతి ఎక్కువ సముద్ర తీర ప్రాంతం కలిగి ఉంది. ఇది మొత్తం 1214.7 కిలోమీటర్లు ఉంది. ఎక్కువ సముద్ర తీర ప్రాంతం ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. ఈ రాష్ట్రానికి ఉన్న తీరం 973.7 కి. మీ. సముద్ర తీర ప్రాంతం ఉన్న రాష్ట్రాల్లో 906.9 కిలోమీటర్లతో దేశంలో మూడో స్థానంలో ఉంది తమిళనాడు రాష్ట్రం.

కేరళను దేవతల భూమిగా పిలుస్తారు. ఈ సుందరమైన రాష్ట్రంలో 569.7 కిలోమీటర్ల సి షోర్ ఉంది. ఇది నాలుగో తీర ప్రాంతం రాష్ట్రం. జగన్నాథుడి నేల ఒడిశా రాష్ట్రం మొత్తం 476.4 కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతం కలిగి ఉంది. ఈ రాష్ట్రానిది ఐదో స్థానం. శ్రీ కృష్ణ దేవరాయలు ఏలిన గడ్డ కర్ణాటక రాష్ట్రం మొత్తం 280 కిలోమీటర్ల తీర ప్రాంతం కలిగి ఉంది.ఈ రాష్ట్రాన్ని ఐటీ క్యాపిటల్ అఫ్ ఇండియా అంటారు. గోవా 160.5 కిలోమీటీర్ల సముద్ర తీర ప్రాంతం ఉంది. అయితే ఇది కేంద్రపాలిత ప్రాంతం డామన్ డయ్యూ తో కలుపుకొని ఉంది. కాళీ నిలయం పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి 157.5 కి. మీ. తీర ప్రాంతం ఉంది. ఇదే దేశంలో అతి తక్కువ తీరం కలిగి ఉన్న రాష్ట్రం. యూనియన్ టెరిటరీలైన అండమాన్ నికోబార్ దీవులు 1962.0 కి.మీ. ఉండగా ఇది దేశంలో అతి ఎక్కువ తీరప్రాంతం కలిగిన ప్రదేశంగా నిలిచింది. లక్షదీప్ దీవులు 132.0 కి.మీ., పాండిచ్చేరి 30.6 కి.మీ. తీర ప్రాంతం కలిగి ఉన్నాయి.

## మీరూ ఇన్ స్టా రీల్స్‌కు బానిసయ్యారా? ఈ అలవాటును సులువుగా వదిలించే చిట్కాలివిగో..



కొంతమంది రీల్స్‌కు బానిసై.. ఈ అలవాటు నుంచి బయటపడలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి వారు రోజంతా ఫోన్‌లో రీల్స్ స్క్రోలింగ్ చేస్తూ సమయాన్ని వృధా చేస్తుంటారు. కాబట్టి ఈ అలవాటును నియంత్రించడం చాలా ముఖ్యం. మీరు కూడా సెల్ ఫోన్లో రీల్స్ చూస్తూ గంటల తరబడి గడుపుతున్నారా?.. నేటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా ప్రతి ఒక్కరి టైమ్‌ను, కెరీర్‌ను తినేస్తుంది. ఇందులో ఇన్‌స్టా రీల్స్ పిచ్చి నానాటికీ ముదిరిపోతుంది. రీల్స్ మోజులో ఎందరో యువత ప్రాణాలు సైతం పణంగా పెడుతున్నారు. నిజానికి రీల్స్ వినోదంలో ఒక భాగం మాత్రమే. గతంలో జనం టీవీ చూస్తూ సమయం గడిపేవారు. ఇప్పుడు రీల్స్ చూస్తూ తమ సమయాన్ని గడుపుతున్నారు. కొంతమంది రీల్స్‌కు బానిసై.. ఈ అలవాటు నుంచి బయటపడలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి వారు రోజంతా ఫోన్‌లో రీల్స్ స్క్రోలింగ్ చేస్తూ సమయాన్ని వృధా చేస్తుంటారు. కాబట్టి ఈ అలవాటును నియంత్రించడం చాలా ముఖ్యం. మీరు కూడా సెల్ ఫోన్లో రీల్స్ చూస్తూ గంటల తరబడి గడుపుతున్నారా? అయితే ఈ అలవాటును మానుకోవడానికి ఈ కింది చిట్కాలను ట్రై చేయండి..

### రీల్స్ చూసే అలవాటును తగ్గించుకోవడానికి నిపుణుల చిట్కాలు..

**సమయ పరిమితి**

రీల్స్ చూడటానికి సమయ పరిమితిని నిర్ణయించుకోవాలి. కొంతమంది రీల్స్‌ను 5 నిమిషాలు చూస్తారు. కానీ మరికొందరు గంటల తరబడి రీల్స్ చూస్తూ గడుపుతారు. కాబట్టి ముందుగా సమయ పరిమితిని నిర్ణయించుకోవాలి. ఉదాహరణకు ప్రతిరోజూ 15 నుంచి 20 నిమిషాలు మాత్రమే రీల్స్ చూడాలి అనే పరిమితిని మీకు మీరే నిర్ణయించుకోవాలి. అంతకంటే ఎక్కువ రీల్స్ చూడకండి. ఫోన్‌లో సోషల్ మీడియా నోటిఫికేషన్‌లను ఆఫ్ చేయాలి. మీ స్నేహితులు రీల్స్ షేర్ చేస్తే, సోషల్ మీడియాను మళ్లీ మళ్లీ తనిఖీ చేయాల్సి ఉంటుంది. అందుకే నోటిఫికేషన్‌లను ఆఫ్ చేయాలి.

**కొత్త అలవాట్లను అలవర్చుకోండి**

చాలా మంది తమ ఖాళీ సమయంలో రీల్స్ చూస్తారు. కానీ రీల్స్ చూడటానికి బదులుగా, ఖాళీ సమయంలో పుస్తకాలు చదవడం, పాటలు వినడం, డ్రాయింగ్ వేయడం, ఆటలు ఆడటం వంటి కార్యకలాపాలను ప్రాక్టీస్ చేయాలి. ఇది రీల్స్ వ్యసనం నుంచి బయటపడటానికి కూడా మీకు సహాయపడుతుంది.

**మొబైల్ డేటాను ఆఫ్ చేయండి**

మీ మొబైల్ డేటాను ఎల్లప్పుడూ ఆన్‌లో ఉంచుకోకండి. ముఖ్యంగా మీరు కుటుంబం, స్నేహితులతో ఉంటే డేటాను ఆఫ్ చేసి, మీ ఫోన్‌ను మీకు దూరంగా ఉంచాలి. ఇది రీల్స్ చూడటం నివారించి, సమయాన్ని ఆదా చేయడంలో మీకు సహాయపడుతుంది.

**డిజిటల్ డిటాక్స్ సాధన చేయాలి**

వారానికి ఒక రోజు సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉండండి. దీనిని డిజిటల్ డిటాక్స్ అంటారు. వారంలో ఒక రోజున, మీరు మీ మొబైల్‌కు దూరంగా ఉండాలి. ఆ రోజు మొత్తం మీ కుటుంబం లేదా స్నేహితులతో బయటకు వెళ్లి వారితో కొంత సమయాన్ని గడపండి. ఇలా చేయడం ద్వారా క్రమంగా రీల్స్, మొబైల్ వ్యసనాన్ని వదిలించుకోవచ్చు.

**ఫోన్‌ను దూరంగా ఉంచండి**


మీ ఫోన్‌ను వీలైనంత వరకు మీ నుండి దూరంగా ఉంచడానికి ప్రయత్నించండి. మొబైల్ ఫోన్ చేతిలో ఉంటే, మీరు దాన్ని పదే పదే ఆన్ చేసి రీల్స్ చూసే అవకాశం ఉంటుంది. కాబట్టి మీ మొబైల్ ఫోన్‌ను దూరంగా ఉంచండి. అవసరమైనప్పుడు మాత్రమే దాన్ని ఉపయోగించడం అలవాటు చేసుకోండి.

## బీపీ, డయాబెటిస్ ఉన్నవారు అరటిపండ్లు తింటే ఏమవుతుంది..? నిపుణులు ఏం చెబుతున్నారంటే..



రక్తంలో పెరిగిన చక్కెర స్థాయి శరీరానికి అనేక విధాలుగా హాని కలిగించడం ప్రారంభిస్తుంది. అందుకే డయాబెటిక్ రోగులు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చక్కెరను పూర్తిగా నివారించాలని సలహా ఇస్తారు. ఇప్పుడు డయాబెటిక్ రోగులు అరటిపండ్లు తినవచ్చా లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది? ఈ విషయం గురించి పలువురు డైటీషియన్లు, వైద్య నిపుణులు చెబుతున్న ప్రకారం.. డయాబెటిస్ అనేది ఒక జీవక్రియ రుగ్మత, దీనికి సకాలంలో చికిత్స చేయకపోతే బాధితులకు అది తీవ్రమైన హాని కలిగించవచ్చు. శరీరంలో ఇన్సులిన్ సరిగ్గా పనిచేయనప్పుడు డయాబెటిస్ వస్తుంది. ఇన్సులిన్ అనేది క్లోమంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్. శరీరంలో చక్కెర పరిమాణాన్ని నియంత్రించడం దీని పని. మనం ఏం తిన్నా, తాగినా, మన శరీరం దానిని కార్బోహైడ్రేట్‌లుగా విచ్ఛిన్నం చేసి చక్కెరగా మారుస్తుంది. దీని తరువాత, ఇన్సులిన్ అనే హార్మోన్ శరీర కణాల నుండి చక్కెరను గ్రహించి శక్తిగా మారుస్తుంది. కానీ, డయాబెటిస్ వచ్చినప్పుడు, శరీరం ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గుతుంది. లేదా ఇన్సులిన్ సరిగ్గా పనిచేయదు. ఈ పరిస్థితిలో రక్తంలో చక్కెర పరిమాణం చాలా పెరుగుతుంది. అయితే, బీపీ, షుగర్ బాధితులు అరటి పండు తింటే ఏమౌతుందో తెలుసా..? రక్తంలో పెరిగిన చక్కెర స్థాయి శరీరానికి అనేక విధాలుగా హాని కలిగించడం ప్రారంభిస్తుంది. అందుకే డయాబెటిక్ రోగులు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చక్కెరను పూర్తిగా నివారించాలని సలహా ఇస్తారు. ఇప్పుడు డయాబెటిక్ రోగులు అరటిపండ్లు తినవచ్చా లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది? ఈ విషయం గురించి పలువురు డైటీషియన్లు, వైద్య నిపుణులు చెబుతున్న ప్రకారం..మధుమేహం లేదా ప్రీ-డయాబెటిస్‌తో బాధపడుతున్న వ్యక్తులు వీలైనంత వరకు అరటిపండ్లకు దూరంగా ఉండాలి. కానీ అరటిపండ్లలో పొటాషియం, విటమిన్ సి, ఫైబర్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. కానీ వాటిని తినడానికి ఒక మార్గం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మీకు డయాబెటిస్ ఉంటే రోజుకు ఒక అరటిపండు తినవచ్చు. అయితే, అరటిపండ్లలో సహజ చక్కెర అధికంగా ఉంటుంది కాబట్టి, దానిని ప్రోటీన్ మూలంతో కలిపి తీసుకోవడం మంచిది. అరటిపండ్ల గ్లైసెమిక్ ఇండెక్స్ 51. ఇతర తక్కువ మూలాలు లేదా ప్రోటీన్ వనరులతో వాటిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. ఇది కాకుండా, ఎక్కువగా పండిన అరటిపండ్లను తినకుండా ఉండండి. అయితే, గోధుమ రంగు మచ్చలు ఉన్న చిటా అరటిపండ్లను మాత్రం తినకూడదని నిపుణులు చెబుతున్నారు. అరటిపండుపై ఉన్న ఈ గుర్తులు అరటిపండులోని స్టార్చ్ సహజ చక్కెరగా మారిందని సూచిస్తాయి.. అదనపు సహజ చక్కెర మధుమేహ రోగులకు హానికరం. ఈ ప్రత్యేక విషయాలను దృష్టిలో ఉంచుకోవడం ద్వారా, మీ ఆరోగ్యానికి హాని కలిగించకుండా అరటిపండ్లను మీ ఆహారంలో భాగంగా చేసుకోవచ్చు.

# టాటా ఎలక్ట్రానిక్స్‌పై సైబర్ దాడి. సంబంధించిన 2 లక్షల ఫైళ్లు లీక్



టాటా గ్రూప్‌నకు చెందిన ప్రముఖ సంస్థ 'టాటా ఎలక్ట్రానిక్స్' తమ కొన్ని కంప్యూటర్ సిస్టమ్‌లలో కొన్ని వారాల క్రితం ఒక సైబర్ సెక్యూరిటీ ఉల్లంఘనను (డేటా లీక్) గుర్తించినట్లు సోమవారం అధికారికంగా వెల్లడించింది. ఈ భద్రతా లోపం గురించి తెలియగానే తాము తక్షణమే స్పందన ప్రోటోకాల్‌లను అమలు చేశామని, దీనివల్ల కంపెనీ వ్యాపార కార్యకలాపాలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడలేదని సంస్థ స్పష్టం చేసింది. అయితే భద్రతా పరిశోధకులు రాయిటర్స్ వార్తా సంస్థకు తెలిపిన వివరాల ప్రకారం.. 'వరల్డ్ లీక్స్' అనే అంతర్జాతీయ ర్యాన్సమ్‌వేర్ హ్యాకర్ల గ్రూప్ ఈ సైబర్ దాడికి పాల్పడి, దాదాపు 630 గిగాబైట్లకు పైగా పరిమాణం ఉన్న 2 లక్షల కంటే ఎక్కువ ఫైళ్లను డార్క్ వెబ్‌లో బహిరంగంగా పోస్ట్ చేసింది. లీక్ అయిన ఈ సున్నితమైన డేటాబేస్‌లో ప్రపంచ దిగ్గజ టెక్ సంస్థ 'యాపిల్' , ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ 'టెస్లా'కు సంబంధించిన అత్యంత రహస్య డిజైన్లు, తయారీ స్పెసిఫికేషన్లు ఉన్నట్లు ఆరోపణలు వస్తుండటంతో యాపిల్ సంస్థ ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణను ప్రారంభించింది. డార్క్ వెబ్‌లో లీక్ అయిన ఈ భారీ డేటాబేస్‌ను పరిశీలించిన భారతీయ సైబర్‌సెక్యూరిటీ పరిశోధకుడు రాజశేఖర్ రాజహరియా , మరో నిపుణుడు రాకేష్ కృష్ణన్ దీనిపై కీలక విషయాలను వెల్లడించారు. ఈ డేటా కనీసం జూన్ 10 నుంచే డార్క్ వెబ్‌లో అందుబాటులో ఉందని, అందులో కంపెనీ అంతర్గత ఇమెయిళ్లు, సుదీర్ఘ కాలపు ఈవెంట్ లాగ్‌లతో పాటు విదేశీ సిబ్బందితో సహా ఉద్యోగుల పాస్‌పోర్ట్‌ల కాపీలు కూడా ఉన్నాయని వారు తెలిపారు. సైబర్ మోసానికి గురయ్యారా మీ డబ్బును తిరిగి పొందడానికి ఈ 'గోల్డెన్ అవర్' మంత్రం పాటించండి! ముఖ్యంగా యాపిల్ సంస్థకు చెందిన ఫైళ్లను వెతకగా అందులో వంటి రహస్య కోడ్‌లతో కూడిన 181 ఫైళ్లు, ఫోల్డర్లు బయటపడ్డాయి. అలాగే తమిళనాడులో యాపిల్ ఐఫోన్ల ప్రధాన అసెంబ్లీ ప్లాంట్ ఉన్న 'హోసూర్' ప్రాంతానికి సంబంధించిన 33 ఫైళ్లు, ఫోల్డర్లు కూడా ఈ లీక్‌లో ఉండటం గమనార్హం. ప్రస్తుతం భారతదేశంలో తయారవుతున్న మొత్తం యాపిల్ ఐఫోన్‌లలో మూడింట ఒక వంతు (1/3) భాగం టాటా ఎలక్ట్రానిక్స్ ద్వారానే ఉత్పత్తి అవుతుండగా, మిగిలిన భాగాన్ని ఫాక్స్‌కాన్ సంస్థ తయారు చేస్తోంది. ఈ డేటా ఉల్లంఘన తీవ్రతను బట్టి గత వారమే టాటా సంస్థ తన ఐఫోన్ అసెంబ్లీ విభాగంలోని కొంతమంది ఉద్యోగులను అప్రమత్తం చేసినట్లు సమాచారం. యాపిల్‌తో పాటు ప్రముఖ ఈవీ దిగ్గజం టెస్లాకు సంబంధించిన విడిభాగాలను కూడా టాటా తయారు చేస్తున్న నేపథ్యంలో, ఆ సంస్థకు చెందిన కొన్ని అత్యంత రహస్య పత్రాలు కూడా ఈ లీక్‌లో బయటపడ్డాయి. డేటాబేస్‌లో లభించిన "సీఎ36 ఛార్జ్‌పోర్ట్ కంట్రోలర్ - నార్త్ అమెరికా" అనే ఫోల్డర్‌లో టెస్లా మోడల్ యొక్క అప్‌గ్రేడ్ వెర్షన్‌కు ఉన్నట్లు గుర్తించారు. దీనితో పాటు టెస్లాకు చెందిన 2023 నాటి మరొక పత్రానికి "ట్రేడ్ సీక్రెట్" అని పేరు పెట్టబడి ఉందని, అందులో కంపెనీకి చెందిన అత్యంత ప్రతిష్టాత్మక 'ప్రజెక్ట్ హైలాండ్' కు సంబంధించిన కొన్ని రహస్య డ్రాయింగ్‌లు కూడా బయటపడ్డాయని పరిశోధకులు స్పష్టం చేశారు. ఈ ఫైళ్లలో యాపిల్, టెస్లా సంస్థలకు చెందిన యాజమాన్య , వాణిజ్య రహస్యాలు ఉన్నట్లు స్పష్టమవుతున్నప్పటికీ, రాయిటర్స్ సంస్థ ఈ ఫైళ్ల ప్రామాణికతను స్వతంత్రంగా తక్షణమే ధృవీకరించలేకపోయింది. ఈ సైబర్ ఉల్లంఘన , విమోచన క్రయధనం డిమాండ్‌లపై అటు టాటా ఎలక్ట్రానిక్స్ కానీ, ఇటు యాపిల్ సంస్థ కానీ అధికారికంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయడానికి నిరాకరించాయి.

# బెంగళూరు వాసులకు షాక్ భారీగా పెరగనున్న బస్సు ఛార్జీలు..!



కర్ణాటక ఆర్టీసీ బస్సు ఛార్జీలు భారీగా పెంచే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. బస్సు ఛార్జీలు పెంచాలని.. ఇందుకు సంబంధించి ఆమోదం కోరుతూ రాష్ట్రంలోని నాలుగు రవాణా సంస్థలు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. ఇందులో బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ 44 శాతం, కర్ణాటక స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ 33 శాతం ఛార్జీలు పెంచాలని ప్రతిపాదనలు పంపాయి. డీజిల్ ధరలు పెరగడంతో పాటు ఖర్చులు పెరుగుతున్నాయి. దీంతో ట్రాన్స్ పోర్ట్ సంస్థలపై ఆర్థిక భారం పడుతుంది. ఆర్థిక భారం నుంచి సంస్థ బయట పడాలంటే బస్సు ఛార్జీల పెంచడమే మార్గమని రవాణా సంస్థలు చెబుతున్నాయి. ఆర్టీసీ బస్ టికెట్ ధరలు పెంచకపోతే ప్రభుత్వ రవాణా రంగంపై భారం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం తీసుకొచ్చిన శక్తి పథకం వల్ల ప్రజా రవాణాపై భారం పడుతుందని చెబుతున్నారు. శక్తి పథకం కింద కర్ణాటకలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నారు. దీని వల్ల సంస్థలకు వచ్చే బకాయిలు పెరిగాయి. ప్రతిపాదనలు తన దృష్టికి వచ్చాయని ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలిపారు. దీనిపై తుది నిర్ణయం తీసుకునే ముందు సమగ్ర నివేదికను కోరినట్లు వివరించారు. ఇంధన వ్యత్యాసాలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ మార్కెట్ డీజిల్ ధరలు, రవాణా సంస్థల డిపోలోని డీజిల్ ధరల మధ్య తేడా ఉందన్నారు. అయితే బస్సు ఛార్జీల పెంపు వల్ల ప్రజలు ఇబ్బంది పడొద్దని పేర్కొన్నారు. గతంలో డీజిల్ ధరలు పెరిగినప్పుడల్లా ఛార్జీల పెంపు ఉండేదని.. ఇప్పుడు ఈ విషయంపై ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని.. ప్రజా రవాణా ఉపయోగించాలని ప్రధాని నరేంద్ర మోదీ చేసిన సూచనలు సీఎం గుర్తు చేశారు. రవాణా సంస్థల ప్రతిపాదనలకు ప్రభుత్వం అంగీకరిస్తుందా లేదా చూడాలి. మరోవైపు తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తోంది. కాగా హైదరాబాద్ లో సిటీ బస్సుల ఛార్జీలను కొద్ది నెలల కింద పెంచిన సంగతి తెలిసిందే. ఉచిత ప్రయాణం వల్ల ప్రయోజనం ఉండదని పలువురు చెబుతున్నారు. కొంత మంది ఉచితం కదా అని ఇష్టమొచ్చినట్లు బస్సుల్లో తిరుగుతున్నారని.. దీని వల్ల సాధారణ ప్రజానీకం బస్సుల్లో నిలుచుని వెళ్లాల్సి వస్తుందని అన్నారు. దీనికి బదులుగా మహిళలకు కొంత రాయితీ ఇస్తే సరిపోతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరో పక్క ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కంపెనీ అమ్మి ఉద్యోగులను కోటీశ్వరులను చేసిన యజమాని



ఒక్కొక్కరికి రూ.4 కోట్లు చెల్లింపు.. సాధారణంగా ఉద్యోగులకు తక్కువ జీతాలు ఇచ్చి ఎక్కువ పని చేయించుకుంటాయి కార్పొరేట్ కంపెనీలు. కొన్ని కంపెనీలకు ఉద్యోగుల కన్నా ఆదాయాల మీద దృష్టి ఎక్కువ ఉంటుంది. ఎలాంటి మానవత్వం లేకుండా ఉద్యోగాల నుంచి తొలగిస్తారు. ఎలాంటి నిర్ణయం అయినా తీసుకుంటారు. అయితే కొన్ని కంపెనీలు ఉద్యోగులకు ప్రాధాన్యం ఇస్తాయి. అందుకే ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు, బోనస్ లు ఇస్తుంటారు. కానీ ఓ కంపెనీ మాత్రం ఉద్యోగులకు భారీగా డబ్బులు ఇస్తోంది. కంపెనీ అమ్మగా వచ్చిన డబ్బును ఉద్యోగులకు పంచింది. అమెరికాలోని లూసియానాకు చెందిన విద్యుత్ పరికరాల సంస్థ అయిన ఫైబర్ బాండ్‌ను 1.7 బిలియన్ డాలర్లకు విక్రయించారు. ఈ ఒప్పందం ద్వారా 540 మంది ఉద్యోగులకు మొత్తం 240 మిలియన్ డాలర్లు అందేలా మాజీ యజమాని గ్రాహం వాకర్ కృషి చేశారు. కంపెనీలో వాటాలు లేనప్పటికీ ఉద్యోగులు దాదాపు 443000 డాలర్లు అందుకుంటున్నారు. ఫైబర్ బాండ్ ను పవర్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఈటన్ 1.7 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది. భారత కరెన్సీ ప్రకారం ఈ డీల్ విలువ రూ.16,045 కోట్లు. ఇందులో ఉద్యోగులకు రూ. 2,265 కోట్లు చెల్లించనున్నారు. ఈ మేరకు గ్రాహం వాకర్ కొనుగోలు చేసిన కంపెనీకి షరతు విధించారు. ఈ బోనస్ డబ్బులను జూన్ నుంచి ఉద్యోగులకు చెల్లిస్తున్నారు. ఐదేళ్లు పూర్తి చేసిన ఉద్యోగులు మాత్రమే ఈ బోనస్ కు అర్హులు. అయితే 65 ఏళ్లు పైబడిన ఉద్యోగులకు మినహాయింపు ఉంది. అయితే బోనస్ ప్రకటన వచ్చినప్పుడు ఉద్యోగులు ఎవరు దీన్ని నమ్మలేదు. కంపెనీ ప్రకటనతో 540 మంది కోటీశ్వరులు అయ్యారు. కాగా.. ఫైబర్‌బాండ్‌ను 1982లో వాకర్ తండ్రి క్లాడ్ వాకర్ స్థాపించారు. ఈ కంపెనీ ప్రారంభంలో టెలిఫోన్, విద్యుత్ పరికరాల కోసం ఉపయోగించే నిర్మాణాలను తయారు చేసేది. అయితే ఈ ఫ్యాక్టరీలో 1998లో అగ్నిప్రమాదం జరిగింది. అదే కాకుండా డాట్ కామ్ పతనం, ఆర్థిక మందగమనంతో కంపెనీ ఆర్థిక పరిస్థితులు దిగజారాయి. ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని స్థితికి చేరుకుంది. కష్ట సమయంలో ఉద్యోగుల సంఖ్య 900 నుంచి 320కి పడిపోయింది. కంపెనీ కష్టకాలంలో ఉన్నా ఉద్యోగులకు క్రమం తప్పకుండా జీతాలు చెల్లించింది. ఆ తర్వాత కంపెనీ డేటా సెంటర్లు, ఏఐ డిమాండ్ కంపెనీని బిలియన్ డాలర్ల ఒప్పందం వైపు నడిపించింది. మిలియన్లు పెట్టుబడి పెట్టిన తర్వాత కంపెనీ తలరాత మారింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మౌలిక సదుపాయాలు, ఎల్ఎన్జీ ఎగుమతి ప్రాజెక్టుల పెరుగుదలతో కంపెనీ భారీగా లాభపడింది. ఐదేళ్లలో ఫైబర్‌బాండ్ అమ్మకాలు దాదాపు 400% పెరిగాయి. అప్పటి నుంచి ఈ కంపెనీ పెద్ద కంపెనీలు దృష్టిని ఆకర్షిస్తోంది. అందుకే ఈ కంపెనీకి భారీగా చెల్లించి ఈటన్ కంపెనీ కొనుగోలు చేసింది.

# మార్కెట్లోకి హీరో విడా కొత్త ఈ-స్కూటర్

**ఒక్క చార్జ్‌తో 187 కి.మీ. రేంజ్!**

**హీరో మోటోకార్ప్ నుంచి విడా ఎశ2 ప్లస్ 4.4 ఎకౌస్త్ర ఎలక్ట్రిక్ స్కూటర్ విడుదల**

**ఒక్కసారి చార్జ్ చేస్తే 187 కిలోమీటర్ల వరకు ప్రయాణం**

**ఢిల్లీ ఎక్స్‌షోరూమ్‌లో ధర రూ. 1.44 లక్షలుగా నిర్ణయం**


**గంటలోనే 80% చార్జింగ్ అయ్యే డీసీ ఫాస్ట్ చార్జింగ్ సదుపాయం**



రిమూవబుల్ బ్యాటరీలతో పాటు 'బ్యాటరీ యాజ్ ఏ సర్వీస్' విధానంలోనూ కొనుగోలు అవకాశం ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ తన ఎలక్ట్రిక్ బ్రాండ్ 'విడా' కింద మరో కొత్త స్కూటర్‌ను భారత మార్కెట్లోకి తీసుకొచ్చింది. అధిక రేంజ్ కోరుకునే వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని 'విడా ఎశ2 ప్లస్ 4.4 ఎకౌస్త్ర' వేరియంట్‌ను ఆవిష్కరించింది. ఒక్కసారి ఫుల్ చార్జ్ చేస్తే ఈ స్కూటర్ 187 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని కంపెనీ ప్రకటించింది. దీని ఎక్స్‌షోరూమ్ ధర (న్యూఢిల్లీ) రూ. 1.44 లక్షలుగా నిర్ణయించారు.ఈ కొత్త స్కూటర్‌లో 2.2 ఎకౌస్త్ర సామర్థ్యం గల రెండు రిమూవబుల్ బ్యాటరీ ప్యాక్‌లను అమర్చారు. దీని గరిష్ఠ వేగం గంటకు 90 కిలోమీటర్లు. కేవలం 3.1 సెకన్లలోనే 0 నుంచి 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. పోర్టబుల్ చార్జర్‌తో సుమారు 3 గంటల 30 నిమిషాల్లో 80 శాతం వరకు చార్జ్ చేయవచ్చు. అదే డీసీ ఫాస్ట్ చార్జర్‌తో అయితే కేవలం 65 నిమిషాల్లోనే 80 శాతం చార్జింగ్ పూర్తవుతుంది.ఫీచర్ల విషయానికొస్తే... ఇందులో 27.2 లీటర్ల అండర్ సీట్ స్టోరేజ్, డిస్క్, డ్రమ్ బ్రేక్స్, స్మార్ట్ కనెక్టివిటీ వంటి సదుపాయాలు ఉన్నాయి. కొనుగోలు భారాన్ని తగ్గించేందుకు 'బ్యాటరీ యాజ్ ఏ సర్వీస్' (ఢ్ఖుఖా) మోడల్‌లో కూడా దీన్ని కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పించారు. ఇంట్లోనే బ్యాటరీలను చార్జ్ చేసుకునే వెసులుబాటు ఉండటం వల్ల రేంజ్ గురించిన ఆందోళన తగ్గుతుందని కంపెనీ తెలిపింది. ఈ స్కూటర్ జులై చివరి నుంచి విడా డీలర్‌షిప్‌ల వద్ద అందుబాటులోకి రానుంది. ఇప్పటికే ఈ స్కూటర్ సిరీస్ సుదీర్ఘ ప్రయాణం చేసి ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించినట్లు కంపెనీ గుర్తుచేసింది.

# పీఎఫ్ ఖాతాల్లో వడ్డీ డబ్బులు

**జులై 15 నాటికి అందరి ఖాతాల్లో వడ్డీ జమ**




ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) తన చందాదారులకు తీపి కబురు అందించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ 8.25 శాతం వడ్డీని ఖాతాల్లో జమ చేసే ప్రక్రియను ప్రారంభించింది. ఈ ప్రక్రియ ద్వారా దేశవ్యాప్తంగా సుమారు 34 కోట్ల మంది సభ్యుల ఖాతాల్లోకి వడ్డీ సొమ్ము జమ కానుంది. 2026 జులై 15 నాటికి సభ్యులందరి పాస్‌బుక్‌లలో అప్‌డేట్ అయిన బ్యాలెన్స్ కనిపిస్తుందని అధికారులు వెల్లడించారు.కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ఇటీవల ఈ విషయాన్ని ప్రకటించారు. కొత్తగా ప్రవేశపెట్టిన కేంద్రీకృత ఐటీ ఆధారిత సేవల (సీఐటీఈఎస్) వ్యవస్థ ద్వారా రూ.1.44 లక్షల కోట్లకు పైగా వడ్డీని ఆటోమేటిక్‌గా ప్రాసెస్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గతంలో వడ్డీ జమ ప్రక్రియ అక్టోబర్ లేదా నవంబర్ వరకు ఆలస్యమయ్యేదని, అయితే సరికొత్త సాంకేతికతతో ఈసారి ప్రక్రియ అత్యంత వేగంగా పూర్తవుతోందని ఆయన పేర్కొన్నారు.జులై 11 నాటికే సుమారు 80 శాతం ఖాతాల్లో వడ్డీ జమ అయినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. మిగిలిన ఖాతాలకు కూడా జులై మధ్య నాటికి ప్రక్రియ పూర్తిచేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒకవేళ తమ ఖాతాలో వడ్డీ వెంటనే కనిపించకపోయినా సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సిస్టమ్ అప్‌డేట్ అవుతున్నందున కొద్ది రోజుల్లో బ్యాలెన్స్ కనిపిస్తుందని అధికారులు సూచించారు.

# "క్రెడిట్ స్కోరు" 750 కంటే తక్కువగా ఉందా

**ఈ ఐదు అలవాట్లతో ఇట్టే పెరుగుతుందట!**

**రుణాలు పొందడంలో కీలకంగా "క్రెడిట్ స్కోరు"**

**ఏం చేస్తే మెరుగైన స్కోరు పొందవచ్చో వివరిస్తున్న నిపుణులు!**




"క్రెడిట్ స్కోరు" అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదు. ఇది మీ ఆర్థిక స్థితిగతులు, మీ ఆర్థిక అలవాట్లను ప్రతిబింబించడంతో పాటు మీ రుణ అర్హతను నిర్ణయిస్తుంది. ఎందుకంటే, ప్రస్తుతం మనం ఎలాంటి లోన్స్ తీసుకోవాలన్నా బ్యాంకులు ముందుగా క్రెడిట్ స్కోరునే పరిశీలిస్తుంటాయి. నార్మల్‌గా ఈ క్రెడిట్ స్కోరు 300 నుంచి 900 మధ్య ఉంటుంది. ఇది 750 లేదా అంతకంటే ఎక్కువగా ఉంటే దాన్ని మెరుగైన స్కోరుగా చెప్పుకోవచ్చు. మీ క్రెడిట్ స్కోరు 750 కంటే ఎక్కువగా ఉంటేనే తక్కువ వడ్డీ రేట్లకు, వేగంగా లోన్ అప్లికేషన్స్ ఆమోదానికి మార్గం ఈజీ అవుతుందంటున్నారు నిపుణులు. ఇంతటి ప్రాధాన్యమున్న క్రెడిట్ స్కోరు 750 మించాలంటే ఈ ఐదు కీలక అలవాట్లను అలవాటు చేసుకోవాలంటున్నారు. ఫలితంగా కాలక్రమేణా మీ ఆర్థిక చరిత్రను బలోపేతం చేసుకోవడంతో పాటు క్రెడిట్ స్కోరును పెంచుకోవచ్చంటున్నారు. మరి, ఆ ఐదు అలవాట్లు ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.మీ ఆర్థిక చరిత్రను ప్రభావితం చేసే అత్యంత ముఖ్యమైన అంశం మీ చెల్లింపుల చరిత్రే. ఒక్క జువీ× లేదా క్రెడిట్ కార్డు బిల్లు చెల్లింపు లేట్ అయినా, లేక కట్టకపోయినా ఆ ముద్ర మీ క్రెడిట్ నివేదికపై కొన్నేళ్లపాటు నిలిచిపోతుంది. ఇది ఫ్యూచర్‌లో లోన్స్ ఇచ్చే సంస్థల వద్ద ఒక హెచ్చరిక (రెడ్ ఫ్లాగ్)లా పనిచేస్తుందంటున్నారు నిపుణులు. గతంలో చెల్లింపుల్లో ఏమైనా ప్రాబ్లమ్స్ ఎదుర్కొని ఉన్నప్పటికీ, ఇప్పటి నుంచి క్రమం తప్పకుండా గడువు తేదీలోగా బాకీలు కట్టడం మొదలుపెట్టాలి. అప్పుడే మీ స్కోరు మళ్లీ పెరుగుతుందని సూచిస్తున్నారు.మీకు ఉన్న మొత్తం క్రెడిట్ లిమిట్‌లో ఎంత మేరకు వాడుకున్నారనే శాతాన్నే "క్రెడిట్ వినియోగ నిష్పత్తి"గా చెబుతారు. ఆర్థిక నిపుణుల సలహా ప్రకారం, ఎప్పుడూ క్రెడిట్ వినియోగ నిష్పత్తి 30 శాతం లోపే ఉండేలా చూసుకోవడం మంచిది. ఉదాహరణకు మీ వద్ద ఉన్న క్రెడిట్ కార్డుల మొత్తం లిమిట్ ఒక లక్ష రూపాయలు అనుకుంటే, అప్పుడు మీ వినియోగం రూ.30 వేలు దాటకుండా చూసుకోవాలి. ఎందుకంటే, కార్డు లిమిట్‌ను పూర్తిగా వాడుకోవడం క్రెడిట్ స్కోరు తగ్గేందుకు దారితీస్తుందని గుర్తుంచుకోవాలి.కొత్త లోన్ లేదా క్రెడిట్ కార్డు కోసం అప్లై చేసిన ప్రతిసారీ, సదరు ఆర్థిక సంస్థ మీ క్రెడిట్ రిపోర్ట్ కోసం తనిఖీ చేస్తుంది. అప్పుడు మీరు అతి తక్కువ కాల వ్యవధిలో ఎక్కువ లోన్స్ కోసం అప్లై చేస్తే, మీకు డబ్బు చాలా అత్యవసరంగా కావాల్సి ఉందనే సంకేతాన్ని క్రెడిట్ బ్యూరోలకు పంపినట్లు అవుతుందంటున్నారు నిపుణులు. ఇది మీ స్కోరుపై ప్రతికూల ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. అందుకే, ముందుగా స్కోరు చూసుకొని, తరువాతే లోన్స్ కోసం అప్లై చేయడం మంచిదంటున్నారు.పాత క్రెడిట్ అకౌంట్‌లను క్లోజ్ చేయడం వల్ల మీ సగటు క్రెడిట్ ఖాతా వయసు తగ్గిపోతుంది. ఇది మీ స్కోరును దెబ్బతీసే ఛాన్స్ ఉందంటున్నారు నిపుణులు. ఒకవేళ మీ పాత క్రెడిట్ కార్డుకు వార్షిక ఛార్జీలు లేకపోయినా, లేక చాలా తక్కువగా ఉన్నా దానిని రద్దు చేయకుండా ఉంచడమే బెటర్. అప్పుడప్పుడు చిన్నపాటి కొనుగోళ్లు చేస్తూ, వాటి బిల్లులను పూర్తిగా పే చేస్తూ, ఆ కార్డును చురుగ్గా ఉంచడం మేలు అంటున్నారు.క్రెడిట్ నివేదికల్లో కొన్నిసార్లు సాంకేతికత తప్పిదాలు చోటుచేసుకోవచ్చు. ఉదాహరణకు, మీరు ఇప్పటికే పూర్తిగా క్లోజ్ చేసిన లోన్ అకౌంట్ ఇంకా కొనసాగుతున్నట్లు చూపించడం, లేదా బాకీ మొత్తం చెల్లించినప్పటికీ "బాకీ ఉన్నట్లు"గా చూపించడం వంటి తప్పులు దొర్లే ఛాన్స్ ఉంది. మీకు సంబంధం లేని లోన్స్ కూడా ఉండొచ్చు. కాబట్టి, అధికారిక బ్యూరోల నుంచి క్రమం తప్పకుండా మీ క్రెడిట్ రిపోర్ట్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, పరిశీలించడం ద్వారా ఇలాంటి తప్పులను ముందే గుర్తించవచ్చంటున్నారు నిపుణులు. ఏదైనా తప్పు మీ దృష్టికి వస్తే, సదరు క్రెడిట్ బ్యూరోకు అధికారికంగా ఫిర్యాదు చేసి, సరిదిద్దుకోవచ్చని చెబుతున్నారు.

# కొత్త "ఇల్లు" కొనే ఆలోచనలో ఉన్నారా



సొంతింటి కల అందరికీ ఉంటుంది. దాన్ని నెరవేర్చుకునేందుకు ఎంతో కష్టపడి డబ్బులు పొదుపు చేస్తుంటారు. అయితే, ప్రస్తుతం ఎక్కువ మంది గతంలో మాదిరి ఇంటి నిర్మాణానికి పెద్ద మొత్తంలో డబ్బులు పొదుపు చేసే వరకు వెయిట్ చేయట్లేదు. ఎందుకంటే ఈ రోజుల్లో హోమ్ లోన్స్ సులభంగా అందుబాటులో ఉండడం వల్ల చాలా మంది తమ కెరీర్ ప్రారంభంలోనే, అంటే చాలా ముందుగానే సొంత ఇల్లు/ఫ్లాట్ కొనుగోలు చేస్తున్నారు. అయితే, హోమ్ లోన్స్ విషయంలో మీ అర్హత ప్రమాణాలు, ఈఎంఐలు ఎప్పుడు ప్రారంభమవుతాయి, పన్ను ప్రయోజనాలు వాస్తవంగా ఎలా వర్తిస్తాయో తెలుసుకోవడం చాలా ముఖ్యంటున్నారు నిపుణులు. మరి, అందుకు సంబంధించిన పూర్తి వివరాలను ఇప్పుడు చూద్దాం.భారత్‌లో బ్యాంకును బట్టి హోమ్ లోన్ అర్హత ప్రమాణాలు మారుతూ ఉంటాయి. లోన్ కోసం అప్లై చేసే సమయానికి దరఖాస్తుదారుడి కనీస వయసు 21 సంవత్సరాలు, గరిష్ఠంగా 65 సంవత్సరాల లోపు ఉండాలి. స్థిరమైన జాబ్/ఆదాయ వనరు ఉండాలి. దరఖాస్తుదారుడి ఆదాయం హోమ్ లోన్ మొత్తాన్ని ప్రభావితం చేస్తుంది. లోన్ ఇచ్చే కంపెనీ దరఖాస్తుదారుడి అర్హతను నిర్ధారించడానికి వ్యాపార ఆదాయం లేదా ఇతర ఆదాయ వనరులను కూడా పరిశీలించవచ్చు. ఆదాయ రుజువుగా పే స్లిప్‌లు, ఫారం 16, ఆదాయపు పన్ను రిటర్న్‌లు, బ్యాంకు స్టేట్‌మెంట్లు లేదా ఇతర ఆదాయ సంబంధిత పత్రాలు అవసరం పడుతాయి. అన్నింటికంటే ముఖ్యంగా, వీరికి మెరుగైన క్రెడిట్ స్కోరు చాలా అవసరమంటున్నారు నిపుణులు. బ్యాంకులు 750 కంటే ఎక్కువ స్కోరును మెరుగైందిగా భావిస్తాయని చెబుతున్నారు.హోం ఫైనాన్స్ సంస్థలు లేదా బ్యాంకులు సాధారణంగా నిర్మాణం పూర్తయిన ఇళ్లు, నిర్మాణంలో ఉన్న ఫ్లాట్‌ల కోసం ఇచ్చే లోన్‌లను ఒకే విధంగా పరిగణిస్తాయి. డబ్బును ఎలా విడుదల చేస్తారనే దానిలో కీలకమైన వ్యత్యాసం ఉంటుందంటున్నారు నిపుణులు. కొన్ని రుణ సంస్థలు మాత్రమే మీ సొంత భూమిలో స్వీయ-నిర్మాణం కోసం ఫైనాన్స్ చేయడానికి సుముఖత చూపుతాయి. అలాంటి సందర్భాలలో, బ్యాంకులు లోన్ పూర్తి మొత్తాన్ని ముందుగానే ఇవ్వవు. మొదట నిర్మాణానికి మీ డబ్బును కట్టాల్సి ఉంటుంది. ఆ తర్వాత, నిర్మాణ పురోగతికి అనుగుణంగా లోన్‌ను విడతలవారీగా రిలీజ్ చేస్తాయి. ఫ్లాట్ విషయంలోనూ దశలవారీగా బిల్డర్ పేరున చెక్ అందించవచ్చు లేదా వారికి నేరుగా నగదు బదిలీ చేయవచ్చని చెబుతున్నారు.ఇంటి నిర్మాణం కొనసాగుతున్న కొద్దీ, ప్రతి విడతను విడుదల చేయడానికి మీ ఆర్కిటెక్ట్ లేదా సివిల్ ఇంజనీరు నుంచి నిర్మాణ దశను నిర్ధారించే సర్టిఫికేట్‌లను సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. నార్మల్‌గా, సైటుకు సంబంధించిన ఫొటోలూ అవసరం అవుతాయి. చాలా బ్యాంకులు కేవలం మీరు చూపించే పత్రాలపై ఆధారపడకుండా, పురోగతిని ధ్రువీకరించడానికి తమ సొంత ఇంజనీరును పంపుతాయి. దీనివల్ల పనులు కొద్దిగా నెమ్మదించినప్పటికీ, బ్యాంకులు ఇదే పద్ధతి పాటిస్తుంటాయంటున్నారు.హోమ్ లోన్‌తో మీ సొంత ఇల్లు కొనుగోలు చేయడం మంచిదే, కానీ దీనికి సరైన ప్రణాళిక చాలా అవసరమంటున్నారు నిపుణులు. రుణగ్రహీతల్లో చాలా మంది నిర్మాణం పూర్తయిన తర్వాతే జువీ×లు ప్రారంభమవుతాయని భావిస్తారు. కానీ, అది నిజం కాదని గుర్తుంచుకోవాలి. ఈఎంఐలు మీ ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు ఆగవు. సాధారణంగా, మొత్తం హోమ్ లోన్ పంపిణీ అయ్యాక రెగ్యులర్ ఈఎంఐలు స్టార్ట్ అయినప్పటికీ, నిర్మాణ దశలో ఇప్పటికే విడుదలైన మొత్తంపై మీరు వడ్డీ చెల్లించాల్సి ఉంటుందంటున్నారు. దీన్ని ప్రీ-జువీ× అంటారు. ప్రీ-ఈఎంఐ చెల్లింపులు అసలు మొత్తాన్ని తగ్గించవని గుర్తుంచుకోవాలి. నిర్మాణానికి ఎంత టైమ్ పడుతుందనే దానిపై ఆధారపడి, ఇవి నెలలు లేదా సంవత్సరాల పాటు కొనసాగవచ్చంటున్నారు.హోమ్ లోన్‌పై పన్ను ప్రయోజనాలు మీరు ఎంచుకునే టైమ్, పన్ను విధానంపై ఆధారపడి ఉంటాయని చెబుతున్నారు నిపుణులు. సెక్షన్ 80జ కింద, ఇతర అర్హత గల పెట్టుబడులతో పాటు, అసలు చెల్లింపుల కోసం మీరు సంవత్సరానికి రూ.1.50 లక్షల వరకు క్లెయిమ్ చేయడానికి వీలు ఉంటుంది. నిర్మాణం పూర్తయి, మీరు ఇంటిని స్వాధీనం చేసుకున్నాక సెక్షన్ 24(ఎ) కింద వడ్డీని క్లెయిం చేసుకోవచ్చంటున్నారు. నిర్మాణ దశలో ప్రీ జువీ×పై పన్ను మినహాయింపులు ఉండవని గుర్తుంచుకోవాలి. కానీ, నిర్మాణ దశలో మీరు చెల్లించిన వడ్డీ నష్టపోరని గమనించాలి. ఇల్లు పూర్తయ్యాక, ఆ ఏడాదికి కట్టిన సాధారణ వడ్డీతో పాటు, దాన్ని 5 సమాన వాయిదాలలో క్లెయిం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు.స్వయంగా నివసించే ఇళ్ల కోసం, పాత పన్ను విధానం కింద గరిష్ఠ వడ్డీ మినహాయింపులు ఏడాదికి రూ. 2 లక్షలుగా ఉంటుంది. లోన్ తీసుకున్న సంవత్సరం ముగిసినప్పటి నుంచి ఏదేళ్లలోపు నిర్మాణం కంప్లీట్ అవ్వకపోతే, ఈ లిమిట్ రూ.30,000కి తగ్గిపోతుందని గుర్తుంచుకోవాలి. ఒకవేళ మీరు ఇంటిని అద్దెకు ఇచ్చినట్లయితే, మీరు పూర్తి వడ్డీ మొత్తాన్ని క్లెయిం చేసుకోవచ్చంటున్నారు. కొత్త పన్ను విధానం ప్రకారం, సొంతంగా నివసించే ఇళ్లకు వడ్డీ మినహాయింపు అందుబాటులో లేదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలంటున్నారు నిపుణులు.

# గుండెపోటుతో మృతి చెందిన సింగర్ జానకి




ప్రముఖ గాయని ఎస్.జానకి(88) కన్నుమూశారు. వయోభారంతో ఇబ్బందిపడుతున్న ఈమె మైసూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శనివారం(జూలై 11) సాయంత్రం గుండెపోటుతో మరణించారు. అమెరికాలో ఉంటున్న కుమారుడు కొన్నాళ్ల క్రితం చనిపోవడంతో మనోవేదనకు గురయ్యారు. ఆ బాధకి తోడు అనారోగ్య సమస్యల కారణంగా ఇప్పుడు తుదిశ్వాస విడిచారు. ఈ క్రమంలోనే సినీ ప్రముఖులు నివాళి అర్పిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా, రేపల్లె సమీపంలోని పల్లపట్ల గ్రామంలో 1938 ఏప్రిల్ 23న జన్మించారు. చిన్నతనం నుంచే సంగీతంపై మక్కువ పెంచుకుని, నాదస్వరం విద్వాంసుడు పైడిస్వామి వద్ద ప్రాథమిక పాఠాలు నేర్చుకున్నారు.

సినీ ప్రస్థానం: 1957లో తమిళ చిత్రం 'విధియిన్ విలయాత్తు' ద్వారా నేపథ్య గాయనిగా ప్రస్థానం ప్రారంభించారు. అదే ఏడాది 'ఎమ్మెల్యే' చిత్రంలో 'నీతియే జయమౌనురా' అనే పాట పాడారు. చిన్న పిల్లల గొంతు నుండి ముసలివారి వరకు ఏ వయసు పాత్రకైనా సరిపోయేలా తన స్వరంలో మార్పులు (ఎశీఱషెవ వీశీసబశ్రీఞఱశీఅ) చేయడం ఆమె ప్రత్యేకత.సంగీత ప్రయాణం: లెజండరీ గాయకుడు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యంతో ఆమె పాడిన యుగళ గీతాలు భారతీయ సంగీత చరిత్రలో మైలురాళ్ళుగా నిలిచాయి. 17 భాషల్లో 50వేలకు పైగా పాటలు పాడారు ఎస్ జానకి.

**పురస్కారాలు**

జాతీయ అవార్డులు: ఉత్తమ నేపథ్య గాయనిగా 4 సార్లు జాతీయ చలనచిత్ర అవార్డులను అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి 12 నంది అవార్డులతో పాటు వివిధ దక్షిణాది రాష్ట్రాల నుండి 30కి పైగా అవార్డులు పొందారు. 1986లో కలైమామణి అవార్డు, 1997లో ఫిలింఫేర్, 2002లో అచీవర్ అవార్డు, 2005లో జేసుదాసు అవార్డులు ఆమెను వరించాయి. 2009లో మైసూర్ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ పొందారు. 2015లో సైమా లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, 2017లో వేటూరి జీవిత సాఫల్య పురస్కారం ఆమెకు లభించాయి. మౌనపోరాటం చిత్రానికి సంగీత దర్శకత్వం వహించారు జానకి. పద్మభూషణ్ తిరస్కరణ: 2013లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'పద్మభూషణ్' పురస్కారాన్ని, దక్షిణాది కళాకారులకు గుర్తింపు ఆలస్యంగా లభిస్తోందని నిరసిస్తూ ఆమె గౌరవపూర్వకంగా తిరస్కరించారు.

# అక్కినేని ఫ్యాన్స్ దేవుళ్లు..

## 'లెనిన్' సక్సెస్ మీట్‌లో నాగార్జున ఎమోషనల్ స్పీచ్ వైరల్!



అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'లెనిన్' చిత్రం ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంటున్న నేపథ్యంలో చిత్రబృందం ఘనంగా సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కింగ్ నాగార్జున చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా అక్కినేని అభిమానులపై ఆయన వ్యక్తం చేసిన ప్రేమ, కృతజ్ఞతలు అభిమానులను భావోద్వేగానికి గురిచేశాయి. వేదికపై మాట్లాడిన నాగార్జున, అక్కినేని అభిమానుల సహనాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. అక్కినేని ఫ్యాన్స్ దేవుళ్లు. అఖిల్‌కు ఒక బ్లాక్‌బస్టర్ రావాలని ఇన్నేళ్లు ఎంతో ఓపికగా ఎదురు చూశారు. నాగచైతన్యకు 'తండేల్' లాంటి విజయం రావాలని ఎలా ఎదురుచూశారో, అదే ప్రేమతో అఖిల్ కోసం కూడా నిలబడ్డారు. మీ అందరికీ మా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుంది. హృదయపూర్వక ధన్యవాదాలు" అంటూ ఎమోషనల్‌గా మాట్లాడారు. నాగార్జున తన ప్రసంగంలో నాగచైతన్య నటిస్తున్న 'తండేల్' చిత్రాన్ని ప్రస్తావించడం కూడా చర్చనీయాంశమైంది. అభిమానుల విశ్వాసం, సహనం వల్లే ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని అక్కినేని ఫ్యాన్స్ దేవుళ్లు అంటూ 'లెనిన్' సక్సెస్ మీట్‌లో నాగార్జున ఎమోషనల్ స్పీచ్ ఇచ్చారు. అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'లెనిన్' చిత్రం ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంటున్న నేపథ్యంలో చిత్రబృందం ఘనంగా సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కింగ్ నాగార్జున చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా అక్కినేని అభిమానులపై ఆయన వ్యక్తం చేసిన ప్రేమ, కృతజ్ఞతలు అభిమానులను భావోద్వేగానికి గురిచేశాయి. 'ఏజెంట్' సినిమా తర్వాత దాదాపు మూడేళ్ల విరామం తీసుకున్న అఖిల్, ఈసారి కథ ఎంపికలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించి దర్శకుడు మురళీకిషోర్ అబ్బూరు చెప్పిన 'లెనిన్' కథను ఎంచుకున్నారు. సినిమా కోసం తన లుక్, బాడీ లాంగ్వేజ్, నటనలో కూడా మార్పులు తీసుకువచ్చారు. ఆ కృషికి ఇప్పుడు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇక అక్కినేని అభిమానులు కూడా మొదటి రోజు నుంచే సినిమాకు బలమైన మద్దతు అందించారు. అడ్వాన్స్ బుకింగ్స్, థియేటర్ల వద్ద కనిపించిన సందడి, సోషల్ మీడియాలో వస్తున్న స్పందన చూస్తుంటే అఖిల్‌కు చాలా కాలం తర్వాత ఒక మంచి కమర్షియల్ సక్సెస్ దక్కినట్లేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్, ఇంటర్వెల్ ట్విస్ట్, క్లైమాక్స్ ఎమోషన్స్‌తో పాటు ఎస్. థమన్ అందించిన నేపథ్య సంగీతం కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోందని రివ్యూలు చెబుతున్నాయి. ముఖ్యంగా అఖిల్ నటనలో వచ్చిన పరిణతి ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలిచిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# నాదీ అదే బాట



'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు' సినిమాతో హీరోయిన్‌గా పరిచమైన తెలుగు అమ్మాయి శివానీ నగరం. మొదటి సినిమాతోనే ప్రేక్షకుల మనసులు దోచుకుంది. రెండో సినిమా 'లిటిల్ హార్ట్స్'తో సూపర్ హిట్ కొట్టేసింది. అందులో ఆమె పోషించిన కాత్యాయని పాత్ర బాగా హైలెట్ అయింది. ముచ్చటగా మూడో చిత్రం 'హే బలవంత్'లోనూ మెరిసి మరో విజయాన్ని అందుకున్న ఈ ముద్దుగుమ్మ కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నది. ఈ సందర్భంగా శివానీ పంచుకున్న కార్‌వాన్ కబుర్లు ఇవి.. నేను పుట్టింది, పెరిగింది అంతా హైదరాబాద్‌లోనే. చిన్నప్పుడే కూచిపూడి నేర్చుకున్నాను. పెద్దాయ్యాక కొన్నిరోజులు కూచిపూడి డ్యాన్స్ టీచర్‌గా పనిచేశాను. సినిమాల్లోకి రాకమందు పాకెట్ మనీ కోసం నా తమ్ముడితో కలిసి హౌస్ ఈవెంట్లు, లైవ్ బ్యాండ్స్, బర్త్‌డే పార్టీలు లాంటి ఈవెంట్లలో పాటలు పాడేదాన్ని. అలా వచ్చిన డబ్బును ఇద్దరం పంచుకునేవాళ్లం. నా మొదటి సినిమాలో పాట పాడాలనుకున్నా కుదరలేదు. నేనే నటించే సినిమాలో ఎప్పటికైనా ఓ గీతాన్ని ఆలపిస్తాను. ఈ మధ్య సోషల్‌మీడియాలో చాలామంది ఒక విషయాన్ని పూర్తిగా వినకుండానే జడ్జ్ చేస్తున్నారు. నా విషయంలోనూ అదే జరిగింది. ఓ ఇంటర్వ్యూలో ఆధ్యాత్మికత గురించి మాట్లాడుతూ.. కేదార్‌నాథ్, రామకోటి రాయడం, షిర్డీ, తిరుమల తిరుపతి శ్రీవారి దర్శనం గురించి చెప్పుకొచ్చాను. శ్రీవారి దర్శనం విషయంలో నా అనుభూతిని పంచుకున్న తీరును అపార్థం చేసుకున్నారు. ఆ విషయంలో క్షమాపణలు కూడా చెప్పాను.

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటాను. ఫొటోలు, సినిమా అప్‌డేట్లను షేర్ చేస్తుంటాను. ప్రకృతిని చూస్తే నన్ను నేను మర్చిపోతా. అందుకే తరుచూ రోడ్ ట్రిప్‌లకు వెళ్తుంటా. ఫంక్షన్లు, పండుగలకు చీరకట్టు, లెహంగాల్లో సంప్రదాయంగా తయారవుతాను.

'అంతర్గత' షార్ట్‌ఫిల్మ్‌తో నటిగా అడుగులు వేశాను. ఆ తర్వాత 'మిస్టర్ గర్ల్‌ఫ్రెండ్' వెబ్‌సిరీస్‌లోనూ నటించాను. 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు'లో అవకాశం ఉందని ఇన్‌స్టాగ్రామ్‌లో చూసి ఆడిషన్‌కు వెళ్లాను. స్నేహితురాలి పాత్ర కోసం వెళితే ఏకంగా హీరోయిన్‌నే చేశారు.

రెండో సినిమాకే అవార్డు రావడమనేది చాలా సంతోషించే విషయం. 2025 సంవత్సరానికి గాను ప్రదానం చేసిన 'కళావేదిక ఎన్టీయార్' అవార్డులలో ఏకంగా ఆరు పురస్కారాలు 'లిటిల్ హార్ట్స్' చిత్రమే గెలుచుకున్నది. అందులో నాకు ఉత్తమ నటి అవార్డు దక్కడం నా సినీ కెరీర్‌లో తొలిమెట్టుగా భావిస్తున్నాను.

తెలుగు అమ్మాయినే అయినా ఇతర భాషల్లోనూ సినిమాలు చేయాలనే కోరిక ఉంది. అందుకే తమిళంలో ఎంట్రీ ఇస్తున్నాను. శివరాజ్ కుమార్ లాంటి సీనియర్ యాక్టర్‌తో కలిసి నటించే అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉంది. గతంలో శ్రీదివ్య, అంజలి, బిందుమాధవి, ఆనంది లాంటి తెలుగమ్మాయిలు తమిళ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చున్నారు. నాదీ అదే బాట.




# 'ఆడుకున్నదిక్కడే' పాట రిలీజ్

కుటుంబ బంధాలు, మానవ సంబంధాల విలువలు ఆవిష్కరిస్తూ తీసిన సినిమా 'వెంకట్రామయ్య గారి తాలుకా'. ఈనెల 17న థియేటర్లలో రిలీజ్ కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీలోని మూడో పాట 'ఆడుకున్నదిక్కడే' లిరికల్ వీడియోని ప్రముఖ దర్శకుడు వి.వి. వినాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సినిమా మంచి విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ఇప్పుడు విడుదల చేసిన ఆడుకున్నదిక్కడే పాట కూడా ప్రతి ఒక్కరిని హృదయానికి హత్తుకునేలా ఉంటుంది. కథలోని భావోద్వేగాలను ప్రతిబింబించే ఈ గీతం ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటుందని టీమ్ చెప్పింది. దినేష్ కుమార్, దివిజ ప్రభాకర్ హీరోహీరోయిన్లుగా నటించారు. సతీష్ ఆవాల దర్శకుడు. కోమలి మహేందర్, తొట్టె సోమేష్ సారిపల్లి సంయుక్తంగా నిర్మించారు.

# డిసెంబర్‌లో 'ఇడుపు కాయితం'!




తెలంగాణ ఫోక్ డ్యాన్సర్ నాగదుర్గ, ప్రియదర్శి జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఇడుపు కాయితం'. తెలంగాణ ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వంశీరెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. బన్నీ వాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్ పై బన్నీవాసు, సుకుమార్ నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా లాంఛనంగా పూజా కార్యక్రమాలు జరుపుకుంది.'ఇడుపు కాయితం'సినిమా టైటిల్ నేపథ్యంగా సాగిన చర్చ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. టైటిల్ తోనే ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది. అతి తక్కువ టైమ్ లో మరే చిత్రానికీ లేనంతగా ఈ సినిమా వార్తల్లో నిలిచింది. దీంతో ప్రేక్షకుల దృష్టిని ఈ సినిమా బాగా ఆకర్షిస్తోంది. సినిమా పూజా కార్యక్రమాల సందర్భంగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. "ఇడుపు కాయితం" త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించుకోనుంది. ఈ సినిమాను డిసెంబర్ ఫస్ట్ వీక్ లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొచ్చేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రేజీ మూవీకి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలో దర్శక నిర్మాతలు షేర్ చేసుకోనున్నారు.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri - 515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,Anantapur District,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com